01ATP30FF_01ATP30FF.qxd 30-01-2023 PM 11:00 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
మంగళవారం 31 జనవరి 2023 పేజీలు : 04

జిల్లాలో అర్హులైన 14,882 మంది రూ.14.88 కోట్ల లబ్ది

చెక్కును అందజేస్తున్న దృశ్యం

మూడవ విడత జగనన్న చేదోడు అందజేత

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

జగనన్న చేదోడు పథకం మూడో విడత కార్యక్రమం ద్వారా షాపులున్న రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్లకు ఒక్కొక్కరికీ రూ.10వేలు ఆర్థిక సహాయాన్ని జిల్లా కలెక్టర్ఎస్.నాగలక్ష్మి అందజేశారు. జిల్లాలో చేదోడు మూడో విడత కార్యక్రమం ద్వారా మొత్తం 14,882 మంది లబ్దిదారులకు రూ.14.88 కోట్ల రూపాయలను నేరుగా వారి ఖాతాలోకి జమ చశారు. లబ్దిదారుల్లో 9580 మంది రజకులు, 3020 మందినాయీబ్రాహ్మణులు, 2282 మంది టైలర్లు ఉన్నారు. స్థానిక కలెక్టర్‌రేట్‌లోని విసి హాలులో జగనన్న చేదోడు మూడో విడత కోసం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, ఎమ్మెల్సీ వెన్నపూస గోపాల్‌రెడ్డి, జడ్పి చైర్మన్ పర్సన్ బోయ గిరిజమ్మలు లబ్దిదారులకు రూ.14.88 కోట్ల మెగా చెక్కు, ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అభినందన పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాకలెక్టర్ మాట్లాడుతూ.. కుల వృత్తిదారులు ప్రభుత్వం ప్రతి ఏటా చేదోడు ద్వారా అందజేస్తున్న ఆర్థిక సహాయాన్ని వారి అభివృద్ధికి వినియోగించుకుని మరింత మందికి ఉపాధి కల్పించేలా ఎదగాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏడిసిసి చైర్‌పర్సన్ లిఖిత, ఉర్దూ అకాడెమీ చైర్‌పర్సన్ నదీమ్ అహ్మద్, నాటక అకాడమీ చైర్‌పర్సన్ హరిత, పక్ష్ బోర్డు చైర్ పర్సన్ రిజ్వాన్, నగర మేయర్ వసీం, డిప్యూటీ మేయర్లు వాసంతి సాహితీ, కొగటం విజయభాస్కర్‌రెడ్డి, నాయీబ్రాహ్మణ కార్పోరేషన్ రాష్ట్ర డైరెక్టర్ ఎం.శ్రీనివాసులు, బిసి కార్పోరేషన్ ఈడి నాగముని తదితరులు పాల్గొన్నారు.

మూడవ విడత జగనన్న చేదోడు క్రింద 10,781 మంది లబ్ధి

మెగా చెక్‌ను అందిస్తున్న జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:

జగనన్న తోడు పథకం ద్వారా శ్రీ సత్యసాయి జిల్లాలో 10,781 మంది షాపులున్న రజకులు, నాయీ బ్రాహ్మణులకు రూ.10.78 కోట్ల లబ్ధి చేకూరినట్లు శ్రీ సత్యసాయి జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ తెలియజేశారు. సోమవారం పల్లాడు జిల్లా వినుకొండ నుండి వరుసగా మూడవ యేడాది జగనన్న చేదోడు పథకాన్ని ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి ప్రారంభించే కార్యక్రమాన్ని పుట్టపర్తిలోని కలెక్టర్ కార్యాలయంలోని వీడియో కాన్ఫరెన్స్ హాలు నందు జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్, వ్యవసాయ సలహా మండలి ఛైర్మన్ ఆవుటాల రమణారెడ్డి, మున్సిపల్ ఛైర్మన్ తుంగా ఓబుళపతి, పుడా ఛైర్‌పర్సన్ లక్ష్మినరసమ్మ, బిసి కార్పోరేషన్ అధికారులు తదతరులు ప్రత్యక్ష ప్రసారం ద్వారా వీక్షించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ శ్రీ సత్యసాయి జిల్లా వ్యాప్తంగా 5624 మంది షాపులున్న రజకులకు రూ.5.62 కోట్లు, 1839 మంది షాపులున్న నాయీ బ్రాహ్మణులకు 1.83 కోట్లు, 3,318 మంది షాపులు ఉన్న టైర్లకు రూ.3.31కోట్లను ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున నేరుగా వారి వ్యక్తిగత ఖాతాలకు జమచేయడం జరిగిందన్నారు. ఇలా ఐదు సంవత్సరాలకు రూ.50 వేల మేరకు ఒక్కొక్కరికి లబ్ధి చేకూర్చుడం ఈ పథకం యొక్క ముఖ్యఉద్దేశ్యంగా ఆయన పేర్కొన్నారు. గతంలో మొదటి విడతగా 4,694 మంది రజకులకు, 16,665 మంది నాయీ బ్రాహ్మణులకు, 2,608 మంది టైలర్లకు మొత్తం కలిపి 8,967 మందికి రూ.8.967 కోట్లు మంజూరు చేయడం జరిగిందన్నారు. 2021-22లో రెండవ విడత క్రింద 4,564 మంది రజకులకు, 1,570 మంది నాయీ బ్రాహ్మణులకు, 2915 మంది టైలర్లకు వెరసి మొత్తం రూ.9.049 కోట్లు మంజూరు చేసినట్లు తెలియజేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ వారికి రూ.10.78 కోట్ల మెగా చెక్‌ను అందించారు.

శరవేగంగా టవర్‌క్లాక్ ఆర్‌ఓబి నిర్మాణం

- మార్చికి రాకపోకలు ప్రారంభించేలా చర్యలు
- ఫిబ్రవరిలో స్టీల్, సిమెంట్ గడ్డర్ల లాంచింగ్
- వెహికల్ అండర్‌పాస్ పనులు వేగవంతం
- బ్రిడ్జి పనులు పరిశీలించిన ఎమ్మెల్యే అనంత
- టేప్ పట్టించి మరీ కొలతలు చూసిన ఎమ్మెల్యే
- అభివృద్ధి పనులకు అందరూ సహకరించాలని విజ్ఞప్తి

బ్రిడ్జి పనులను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి, తదితరులు

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని టవర్‌క్లాక్ సమీపంలో రైల్వే ఓవర్‌బ్రిడ్జి (ఆర్‌ఓబి) పనులు శరవేగంగా కొనసాగుతున్నాయని అనంతపురం ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. మార్చి నాటికి రెండు వైపులా బ్రిడ్జి పనులు పూర్తి చేసి వాహన రాకపోకలకు అనుమతి ఇచ్చేలా ముందుకు సాగుతున్నామని చెప్పారు. ఆర్‌ఓబితోపాటు వెహికల్ అండర్ పాస్ పనులను అధికారులు, ఎస్ఆర్‌సి ప్రతినిధులతో కలిసి ఆయన పరిశీలించారు. ముందుగా బ్రిడ్జి కింది భాగంలో జరుగుతున్న పనులను చూశారు. వెహికల్ అండర్ పాస్ నిర్మాణం త్వరలో రాకపోకలు ఎలా ఉంటాయో పరిశీలించారు. ఇప్పటికే బ్రిడ్జికి ఒకవైపు సర్వీస్ రోడ్డు పనులు జరిగాయని, మరోవైపు (శాంతి థజయేటర్ వైపు కూడా పనులు చేయడానికి చర్యలు తీసుకోవాలని ఎస్ఆర్‌సి ప్రతినిధి అవినాష్‌కు సూచించారు. భూ సేకరణ, పరిహారంకు సంబంధించి ఎంత వరకు వచ్చిందని అడిగి తెలుసుకున్నారు. స్థానికులు, దుకాణాల యజమానులతో మాట్లాడారు. వీరంతా ఎంత త్వరగా సహకరిస్తారో అంతే త్వరగా పనులు పూర్తఅవుతాయని సూచించారు. ప్రతి ఒక్కరికీ పరిహారం అందుతుందని భరోసా ఇచ్చారు. ఇరువైపులా సర్వీస్ రోడ్డు నిర్మాణం పూర్తయితే దుకాణాదారులకు కూడా మేలు జరుగుతుందని తెలియజేశారు. అందులో భాగంగా దుకాణాల ముందు పార్కింగ్‌కు స్థలం వదులు కోవాలని సూచించారు. ఆ తర్వాత బ్రిడ్జిపైకి వెళ్లి పనులు పరిశీలించారు. టేప్‌తో బ్రిడ్జి కొలతలు తీయించారు. గడ్డర్ల లాంచింగ్‌కు అనుమతులు, పనులు ఎప్పుడు ప్రారంభిస్తారన్న వివరాలపై ఆరాతీశారు. రెండు బ్రిడ్జిలకు మధ్యలో గ్రీనరీ ఏర్పాటు చేసి ప్రాంతాన్ని పరిశీలించారు. వీలైనంత త్వరగా బ్రిడ్జితోపాటు రహదారి విస్తరణ పనులు పూర్తి చేయాలని సూచించారు. అనంతరం ఎమ్మెల్యే వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ.. ముందుగా అనుకున్న ప్రకారం ఈ ఏడాది మార్చి ఆఖరికి బ్రిడ్జిని ప్రజల సౌకర్యార్థం అందుబాటులోకి తేవాలన్న లక్ష్యంతో ముందుకెళ్తున్నామన్నారు. వారం అటో, ఇటో బ్రిడ్జి పనులు అయిపోతాయని అధికారులు, కాంట్రాక్టర్ చెబుతున్నారని తెలిపారు.

ఫిబ్రవరి 13 నుంచి 15వ తేదిలోపు స్టీల్, సిమెట్ గడ్డర్ల లాంచింగ్ జరుగుతుందన్నారు. గతంలో ఎక్కడా ఇంత పెద్ద బ్రిడ్జిని ఇంత వేగంగా పూర్తి చేస్తున్న పరిస్థితి లేదని చెప్పారు. నగరంలో ట్రాఫిక్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని అధికారులు, కాంట్రాక్టర్లు రాత్రి పగలు కష్టపడి పనులు పూర్తి చేస్తున్నారని తెలిపారు. గతంలో ఉన్న బ్రిడ్జి మొత్తం వెడల్పు 7.5 మీటర్లు ఉంటే ప్రస్తుతం ఒకవైఐపు బ్రిడ్జి వెడల్పు మాత్రమే 9.5 మీటర్లు ఉందని చెప్పారు. వెహికల్ అండర్ పాస్ పనులు కూడా వేగంగా సాగుతున్నాయన్నారు. సాధ్యమైనంత త్వరగా రహదారిని అందుబాటులోకి తేవాలన్న ఆలోచనతో ముందుకు వెళ్తున్నామని తెలిపారు. నిబంధనల ప్రకారం ల్యాండ్ అక్విస్థేషన్‌కు పరిహారం అందిస్తామన్నారు. అందరూ సహకరిస్తే ఇంకా త్వరగా పనులు పూర్తవుతాయని తెలిపారు. నిత్యం పనులు పర్యవేక్షిస్తున్న అధికారులు, కాంట్రాక్ట్ ప్రతినిధులను అభినందించారు. ఎమ్మెల్యే అనంత వెంట 33వ డివిజన్ కార్పోరేటర్ సాకే చంద్రశేఖర్, వైసీపీ నగర అధ్యక్షులు చింతా సోమశేఖర్‌రెడ్డి ఉన్నారు.

విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత పిజెఆర్

విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న టిడిపి నేత పిజెఆర్

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

ఆలయాల అభివృద్ధికి పాటుపడుతామని గుంతకల్లు నియోజకవర్గ పిజెఆర్ సోషల్ సర్వీసెస్ ట్రస్టు వ్యవస్థాపక అధ్యక్షులు టిడిపి సీనియర్ నేత పెరుమాళ్లజీవానందరెడ్డి పేర్కొన్నారు. తాడిపత్రి నియోజకవర్గ పెద్దవడుగూరు మండలం శ్రీ షిర్డిసాయిబాబా ఆలయాన్ని నూతనంగా నిర్మించి విగ్రహ ప్రాణ ప్రతిష్ట మహోత్సవ కార్యక్రమం నిర్వహిజచారు. ఈ కార్యక్రమానికి పెరుమాళ్ల జీవానందరెడ్డి విచ్చేయగా ఆయనకు పూలమాలలు,శాలువాతో ఘనంగా సత్కరిస్తూ ఆహ్వానించారు. అనంతరం సాయిబాబా విగ్రహాన్ని సందర్శించి స్వామి వారిని దర్శించుకున్నారు. నూతనంగా ఏర్పాటు చేసిన ఆలయాన్ని సందర్శించారు. జీవానందరెడ్డి మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ కలిసికట్టుగా ఉండి ఈ ఆలయాన్ని నిర్మించడం చాల సంతోషంగా ఉందన్నారు. అనంతపురం జిల్లాలో ఇటువంటి ఆలయం ఇక ఎక్కడా లేదన్నారు. కలిసికట్టుగా ఉంటే ఏదైనా సాధించవచ్చు అన్నారు. ఆలయాల అభివృద్ధికి పిజెఆర్ ట్రస్టు ఎల్లవేళలా అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో హరినాథ్‌రెడ్డి, మాజీ సర్పంచు సూర్యనారాయణరెడ్డి, సహకార సంగం మాజీ అధ్యక్షులునాగిరెడ్డి, సాంబశివారెడ్డి, జి.మధు, రామచంద్రారెడ్డి, బాషా, శివ, మారుతి వరప్రసాద్‌రెడ్డి, రామలింగారెడ్డి, లక్ష్మికాంతరెడ్డి, సుంకిరెడ్డి, శివరామిరెడ్డి, హనుమంతరెడ్డి, రామురెడ్డి, విజయభాస్కర్, అన్నమయ్య, హరికృష్ణరెడ్డి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

అడ్డంకులతో సరి..అవస్థలు తీరే దారేది..!

- ప్రజా ప్రయోజనంపై పడగలు - దూరమైన ఆదాయం, ఆరోగ్యం, అభ్యాసం

నాలుగేళ్లుగా ప్రారంభానికి నోచుకోని వాణిజ్య సముదాయం

నిర్మాణం ఆగిపోయిన అంగన్‌వాడీ భవనం

ప్రజా ప్రయోజనం కంటే ఆక్రమణలదే పైచేయి

తాడిపత్రి, ప్రభాతవార్త

ఆదాయాన్ని, ఆరోగ్యాన్ని,అభ్యాసాన్ని అందించే ఆ.. సౌకర్యాలు నిర్లక్ష్యపు చీడపట్టి నీరసించి పోతున్నాయి. వీటి విషయంలో కొందరు దుర్బుద్ధితో అడ్డంకులు సృష్టించడం ప్రజా ప్రయోజనాలకు శాపంగా మారాయి. రూ. కోట్లు ఖర్చు చేసి నిర్మించిన యాడికిలోని వాణిజ్య సముదాయం, రాయలచెరువులోని అంగన్ వాడీ భవనం ఆరంభానికి నోచుకోక ఖరీదైన దిష్టిబొమ్మల్లా మారిపోయాయి. రాయలచెరువులో ప్రయాణికుల అత్యవసరాలు తీర్చే మరుగుదొడ్లకు నిర్లక్ష్యంపు గ్రహణం పట్టి ప్రజా ప్రయోజనాలను వెక్కిరిస్తున్నాయి.

రూ.లక్షలు వెచ్చించినా చేరని లక్ష్యం..!

యాడికి బస్టాండు నడిబొడ్డున అత్యంత సౌకర్యవంతమైన చోట 8 సెంట్లలో ఓ స్వచ్ఛంద సంస్థ రూ. 60 లక్షలు వెచ్చించి ఆరు గదులు, ఒక హాలు నిర్మించి 2018లో యాడికి గ్రామ పంచాయతీకి అప్పగించింది. ఈ గదులను వేలం వేసి పంచాయతీకి ఆదాయ వనరులు సమకూర్చాలని పంచాయతీ అధికారులు ప్రయత్నించగా రిజర్వేషన్ ప్రకారం వాటిలో ఒక గదిని తనకు కేటాయించాలని కోరుతూ ఓ ఎస్సీ మహిళ ఉన్నత న్యాయ స్థానంలో రిట్ పిటిషన్‌ను దాఖలు చేయడం, వేలం ఆగిపోవడం భవన వినియోగానికి శాపంగా మారింది. 2018 నుంచి ఇప్పటి వరకు నాలుగేళ్లు దాటినా సమస్య పరిష్కారం కాకపోవడం, గదులు ప్రారంభం కాక ఖరీదైన దిష్టిబొమ్మల్లా మిగిలిపోవడం పట్ల ప్రజలు విమర్శలు గుప్పిస్తున్నారు. దాదాపు రూ. 20 లక్షల ఆదాయం పంచాయతీ కోల్పోయినట్లయిందని, పంచాయతీ అధికారులు ఇప్పటికైనా స్పందించి వాటిని వినియోగంలోకి తేవాలని గ్రామస్థులు కోరుతున్నారు.

రిట్ పిటిషన్ ఉపసంహరణ కాని..కోర్టు అనుమతి కాని ఇవ్వాలి: అనురాధ, సర్పంచి, యాడికి.

పిటిషనర్ పిటిషన్‌ను ఉపసంహరించుకోవడం గాని, కోర్టు అనుమతి కాని ఇవ్వాల్సి ఉంది. 2020లో స్టాండింగ్ కౌన్సిల్‌కు సమాచారం ఇవ్వడం,, 2021లో కోర్టులో కౌంటర్ వేయడం జరిగింది. రిజర్వేషన్ ప్రకారం బహిరంగ వేలంలో ఎవరు ఎక్కువ పాడితే ఆ ఎస్సీలకే ఓ గది కేటాయిస్తామని, తనకే కేటాయించాలనే పిటిషనర్ వాదనకు ఆ అవకాశం లేదని మా పంచాయతీ అధికారులు ఇదివరకే కోర్టుకు వివరించారు. మా అదికారుల వివరణ సబబుగానే ఉండటంతో కోర్టు తీర్పుకోసం వేచి చూస్తున్నాం.

ఆగిన అంగన్‌వాడీ భవన నిర్మాణం

యాడికి మండలం రాయలచెరువులో 2017లో ఓ దాత ఇచ్చిన స్థలంలో అంగన్‌వాడీ భవన నిర్మాణ పనులు చేపట్టారు. రూ. 7 లక్షల ఉపాధి హామీ నిధులతో చేపట్టిన ఈ పనులకు ఇప్పటి వరకు గుత్తేదారునికి రూ. 4.24 లక్షలు నిధులు చెల్లించారు. మరో రూ. 1.99 లక్షలు చెల్లించాల్సి ఉంది. అయినప్పటికీ ఈ భవన నిర్మాణ పనులు పూర్తి కావని, మరో రూ. 3 లక్షల నిధులు అవసరమని క్షేత్రస్థాయి అధికారులు చెబుతున్నారు.పనులు ప్రారంభమై అయిదేళ్లు పూర్తయినా భవనం పూర్తి కాకపోవడం పట్ల చిన్నారుల తల్లిదండ్రులు ఆసహనం వ్యక్తం చేస్తున్నారు.

నాణ్యత నియంత్రణ నివేదిక కావాలి: అరుణ్ కుమార్, కార్యదర్శి

అంగన్‌వాడీ భవనానికి సంబంధించిన నామఫలకం ఏర్పాటు, నాణ్యత నియంత్రణ అధికారుల నివేదిక అందితేనే గుత్తేదారునికి నిధుల విడుదల సాధ్యమవుతుందని సంబంధిత అధికారులు చెబుతున్నారు. ఈ ప్రక్రియ పూర్తయితేనే అసంపూర్తి పనులకు అంచనాలు తయారీ, నిధుల మంజూరుకు మార్గం సుగమమవుతుంది.

ప్రజా ప్రయోజనానికి రాజకీయ అడ్డంకి..!

నిత్యం రద్దీగా ఉండే యాడికి మండలం రాయలచెరువు బస్టాండులో ప్రయాణికుల అత్యవసరాలు తీరడానికి ఉద్దేశించి నిర్మించిన మరుగుదొడ్లు కనిపించడానికి సూచిక బోర్డులు ఏర్పాటు చేయాల్సిన దుస్థితికి పరిస్థితి దిగజారింది. బస్టాండు పక్కన ప్రయాణికులు బస్సుల కోసం వేచి చూడటానికి ఉద్దేశించిన స్థలం, అత్యవసరాలు తీర్చుకోవడానికి నిర్దేశించిన మరుగదొడ్డి ఆక్రమణలతో కనుమరుగయ్యాయి. వీటికి కొందరు చోటా నాయకులు రాజకీయ రంగు పులిమి ఆక్రమణలను క్రమబద్ధం చేసేలా పావులు కదుపుతుండటం అటు ప్రయాణికుల్లో, ఇటు గ్రామస్థుల్లో అసహ్యాన్ని పెంచుతోంది.

కోర్టు నిర్ణయం కోసం చూస్తున్నాం: అరుణ్ కుమార్, కార్యదర్శి

మరుగుదొడ్డి కనిపించకుండా చోటు చేసుకున్న ఆక్రమణలపై కోర్టులో పిటిషన్ దాఖలైంది. ఆ పిటిషనర్లకు ఎలాంటి హక్కులు లేవని పూర్తి వివరాలను సమర్పిస్తూ మాతో పాటు, జిల్లా, రాష్ట్ర పంచాయతీ అధికారులు కోర్టుకు వివరణ ఇవ్వడం జరిగింది. త్వరలోనే కోర్టు నుంచి పంచాయతీకి అనుకూలంగా నిర్ణయం వెలువడుతుందని భావిస్తున్నాం. ఆ నిర్ణయం రాగానే మరుగుదొడ్డి వినియోగాన్ని ప్రయాణికులకు చేరువ చేస్తాం.

ముఖాధారిత హాజరు తప్పనిసరి

-ఆయుష్మాన్ భారత్ యుద్ధప్రాతిపదికన పూర్తీ చేయండి

-స్పందన అర్జీల పట్ల నిర్లక్ష్యం తగదు -జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్

స్పందన అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్ బసంత్‌కుమార్

శ్రీసత్యసాయిజిల్లా, జనవరి 30, ప్రభాతవార్త ప్రతినిధి:

ప్రభుత్వం ముఖ ఆధారిత హాజరు తప్పనిసరి చేసినందున ఉద్యోగులందరూ తప్పనిసరిగా ఎపిఎఫ్ఆర్ఎస్ యాప్‌ను డౌన్‌లోడ్ చేసుకొని తప్పకుండా ముఖాధారిత హాజరు వేయాలని జిల్లా కలెక్టర్ బసంత్‌కుమార్ అధికారులను ఆదేశించారు. జిల్లా నలుమూలల నుండి తరలివచ్చిన ప్రజల నుండి 166 వినతులను జిల్లా కలెక్టర్ స్వీకరించారు. స్పందన అర్జీలు గడపగడపకు మన ప్రభుత్వం సచివాలయ సిబ్బంది బయోమెట్రిక్ అటెండెన్స్, ఆయుష్మాన్ భారత్, తదితర అంశాలపై మున్సిపల్ కమీషనర్లు, ఎంపిడిఓలు, తహశీల్దార్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ మిగతా 3 లో...

గడపగడపకూ సంక్షేమమే.. సీఎం జగనన్న లక్ష్యం

మంత్రి ఉష శ్రీచరణ్

ప్రజలతో మాట్లాడుతున్న మంత్రి ఉషాశ్రీ చరణ్

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

నేడు కళ్యాణదుర్గం మండల పరిధిలోని బోయలపల్లి, దాసంపల్లి గ్రామాలలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను రాష్ట్ర స్త్రీ శిశు సంక్షేమ శాఖ మంత్రి కె.వి.ఉషాశ్రీచరణ్ చేపట్టి ప్రతి గడపకు తిరుగుతూ సమస్య తెలుసుకుంటూ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు గురించి ప్రతి ఇంటికి వెళ్లి వివరిస్తూ ప్రతి లబ్దిదారులకు పథకాల కరపత్రాలను అందజేశారు.

అంగరంగ వైభవంగా మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడి వివాహ రిసెప్షన్

- భారీగా హాజరైన నాయకులు, కార్యకర్తలు

మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్ రిసెప్షన్ కార్యక్రమానికి హాజరైన ముఖ్య నేతలు

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

టిడిపి పొలిట్‌బ్యూరో సభ్యులు, మాజీ మంత్రి కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్-నిర్మల వివాహ రిసెప్షన్ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. నియోజకవర్గ కేంద్రమైన రాయదుర్గంలోని రాయల్ డిగ్రీ కళాశాల ఆవరణంలో జరిగిన వీరి వివాహ రిసెప్‌సన్ కార్యక్రమానికి టిడిపి నాయకులు, కార్యకర్తలు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై నూతన జంటను ఆశీర్వదించారు. ఈ వివాహ రిసెప్షన్ కార్యక్రమానికి మిగతా 3 లో...

శాంతి, అహింసలే గాంధీ ఆయుధాలు

గాంధీజీ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న దృశ్యం

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 30 ప్రభాతవార్త : పట్టణంలోని గాంధీ సర్కిల్‌లో శాంతి, అహింసలతో భారత దేశానికి స్వాతంత్రం సాధించిన మహినీయుడు మోహన్‌దాస్ కరంచంద్ గాంధీ నేడు వర్ధంతి సందర్భంగా ఆ మహాత్ముని విగ్రహానికి టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, మాజీ శాసనసభ్యులు ఉన్నం హనుమంతరాయ చౌదరి, తనయుడు మారుతి చౌదరి పూలమాల వేసి వారికి ఘన నివాళులు అర్పించారు. అనంతరం గాంధీజీ ఆశయాలను కొనసాగిద్దాం అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో శ్రీశైలం దేవస్థానం మాజీ ట్రస్టు బోర్డు సభ్యులు ఆర్.జి.శివశంకర్, రాష్ట్ర మాజీ కురుబ కార్పోరేషన్ డైరెక్టర్ డీకె రామాంజినేయులు, కళ్యాణదుర్గం మండల పార్టీ అధ్యక్షులు గోళ్ల వెంకటేషులు, గరుడపురం సర్పంచు లక్ష్మణమూర్తి, అనంతపురం పార్లమెంట్ తెలుగు మహిళా ప్రధాన కార్యదర్శి ప్రియాంక, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, మాజీ సర్పంచు గోవిందరెడ్డి, అక్కమ్మ, మాజీ ఆలయ కమిటీ చైర్మన్ గొర్ల గోవిందరాజులు, మాజీ పట్టణ ప్రధాన కార్యదర్శి ఒంటిమిద్ది తలారి సత్తి, మల్లిపల్లి నారాయణ, పాలబండ్ల రామన్న, కునేసాయినాథ్, నారాయణస్వామి, గోపాల్ గోళ్ల రాము, హనుమంతరాయుడు, చందప్ప తదితరులు పాల్గొన్నారు.

నేటి నుంచి శ్రీశ్రీశ్రీ పట్టాభిరామస్వామి బ్రహ్మోత్సవాలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 30 ప్రభాతవార్త : కళ్యాణదుర్గం పట్టణం ఎన్నో విశేష దేవాలయములకు ప్రసిద్ధి. అందులో ఒక దేవాలయమున శ్రీశ్రీశ్రీ పట్టాభిరామస్వామి దేవాలయం. ఈ దేవాలయంలో శ్రీ రామస్వామి వారు పట్టాభిరామస్వామి వారిగా ఆత్మ రాముడిగా ధనుస్సు బాణాలు లేకుండా శాంత మూర్తిగా దక్షిణ ముఖంగా భక్తులకు దర్శనం ఇస్తారు. అలాగే సీతమ్మవారు రాముల వారికి ఎడమ పక్కన పద్మాసనంలో అభయ అస్తంతో భక్తులకు దర్శనం ఇస్తారు. లక్ష్మణ స్వామి నమస్కారం చేస్తూ భక్తులకు దర్శనం ఇస్తారు. ఆంజినేయస్వామి వారు వేదాలు చదువుతూ స్వామి వారికి ఎడమవైపు దర్శనం ఇస్తారు. ఈ దేవస్థానంలో ఉన్న మూల విరాట్టును పట్టాభిరామస్వామి అని ఉత్సవ మూర్తిని కోదండ రామస్వామి అని పిలుస్తారు. ప్రతి రోజు ఉదయం, సాయంత్రం స్వామివారికి ధూప, దీప, నైవేద్యాలు జరుగుతాయి. ప్రతి శనివారం స్వామివారికి విశేష పూజలు జరుగుతాయి. మాఘమాసంలో శ్రీరామచంద్ర మూర్తికి పది రోజుల పాటు బ్రహ్మోత్సవాలు ఎంతో విశేషంగా జరుగుతాయి. బ్రహ్మోత్సవాలలో భాగంగా స్వామివారికి ధజారోహణము, కళ్యాణోత్సవం, గరుడోత్సవం, రథోత్సవము, శయనోత్సవం జరుగుతాయి. ముక్కోటి ఏకాదశి, ద్వాదశి రోజులలో స్వామివారికి విశేష పంచామృతాభిషేకం, అలంకారము, తిరుప్పావై సేవ జరుగుతాయి. చైత్రమాసంలో జరుగు శ్రీరామనవమి పర్వదినంలో స్వామివారికి విశేష పంచామృతాభిషేకం, అలంకారము, స్వామి వారికి కళ్యాణోత్సవం జరుగును. ఈ దేవాలయాన్ని కళ్యాణచక్రవర్తి రాజ కాలంలో నిర్మించారని చరిత్ర చెబుతోంది.

మహాత్మాగాంధీ చూపిన బాటలోనే మనమందరం నడుద్దాం

- కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్‌జోడో పాదయాత్ర దిగ్విజయంగా ముగిసింది

వర్ధంతి వేడుకలను నిర్వహిస్తున్న కాంగ్రెస్ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 30 ప్రభాతవార్త : మహాత్మాగాంధీ 75వ వర్ధంతి సందర్భంగా కళ్యాణదుర్గం పట్టణం బైపాస్ రోడ్డులో ఉన్న మహాత్మాగాంధీ విగ్రహానికి కాంగ్రెస్ ఫార్టీ నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. మహాత్మా గాంధీ సత్యం, అహింస, శాంతి ఆయుధాలుగా చేసుకుని స్వాతంత్ర్యం సాధించడంలో విజయం సాధించారని, గాంధీజీ సేవలను కొనియాడారు. అనంతరం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకులు రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ జోడో పాదయాత్ర పూర్తయిన సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి కేక్‌ను కట్ చేసి విజయోత్సవ సంబరాలను చేసుకున్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ.. రాహుల్‌గాంధీ సెప్టెంబర్ 7వతేది 2022న తమిళనాడు రాష్ట్రం కన్యాకుమారి నుంచి భారత్‌జోడో పాదయాత్ర ప్రారంభించారు. ఈ పాదయాత్ర 14 రాష్ట్రాలలో 134 రోజులపాటు 4084 కిలోమీటర్ల మేర సాగిందన్నారు.

పలు సమస్యలను పరిష్కరించాలని తహశీల్దారుకు వినతి

తహశీల్దారుకి వినతిపత్రం అందిస్తున్న ఎమ్మార్పిఎస్ నాయకులు

శెట్టూరు, జనవరి 30 ప్రభాతవార్త : మండలంలో స్థానిక బస్టాండ్‌లో స్త్రీల కొరకు, ప్రయాణికుల కొరకు ప్రత్యేకించి మరుగుదొడ్లు నిర్మించాలని, అలాగే శెట్టూరు మండలంలో ఉన్న అంగన్‌వాడీ అద్దెకు ఉన్నటువంటి భవనాలను దృష్టిలో పెట్టుకుని వెంటనే వాటికి ప్రభుత్వ భవనాలను నిర్మించాలని శెట్టూరు మండల అధ్యక్షులు వెట్టి తిప్పేస్వామి, గౌరవ అధ్యక్షులు అనుపల్లి మరెన్న, కమిటీ సలహాదారులు కరిడిపల్లి తిమ్మప్ప, అధికార ప్రతినిధి అనుపల్లి హెచ్.బాబు, మండల కన్వీనర్ అనుపల్లి హెచ్.సురేష్, కళ్యాణదుర్గం తాలూకా కన్వీనర్ అనుపల్లి రామన్న, తాలూకా కో కన్వీనర్ కనుకూరు శివ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

కాలవ శ్రీనివాసులు కుమారుని వివాహ రిసెప్షన్‌కు హాజరైన ఉమా



కాబోయే జంటను ఆశీర్వదిస్తున్న టీడీపీ నేతలు

కళ్యాణదుర్గం టౌన్, జనవరి 30 ప్రభాతవార్త : రాయదుర్గం నియోజకవర్గ కేంద్రంలో అనంతపురం పార్లమెంట్ అధ్యక్షులు కాలవ శ్రీనివాసులు కుమారుడు భరత్ వెడ్స్ నిర్మల వివాహానికి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు అచ్చంనాయుడు, పిఏసి చైర్మన్ పయ్యావుల కేశవ్, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి, రాజ్యసభ సభ్యుడు సీఎం రమేష్‌బాబు, హిందూపురం పార్లమెంట్ అధ్యక్షులు బికె.పార్తసారది, కంభం పాటి రామ్మోహన్‌రావు, జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ పూల నాగరాజు, జిల్లా పార్టీప్రధాన కార్యదర్శి శ్రీధర్‌చౌదరితోపాటు కళ్యాణదుర్గం నియోజకవర్గ ఇన్‌చార్జ్ మాదినేని ఉమా మహేశ్వరనాయుడు హాజరై కాబోయే జంటను ఆశీర్వదించారు.

విగ్రహం ఏర్పాటుకు విరాళాలు

విరాళం అందచేస్తున్న దాతలు

హిందూపురం, జనవరి 30 ప్రభాతవార్త : పట్టణంలోని ధన్‌రోడ్డులోని శ్రీబైలాంజనేయస్వామి ఆలయం వద్ద ఏర్పాటు చేయనున్న 27 అడుగల రాతి విగ్రహం ఏర్పాటుకు సోమవారం పలువురు దాతలు విరాళాలను అందచేశారు. ఇందులో గంగిరెడ్డి 50,516 రూపాయలు, నాగరాజు 50,116 రూపాయలు, గుడ్డుజాకాడ్ 20 వేల రూపాయలు, వెంకటరామిరెడ్డి 10 వేల రూపాయలు, ఎస్ఎల్‌వి వేణు10వేలరూపాయలను ఆలయ కమిటీసభ్యులకు అందచేశారు.

వ్యక్తి శవానికి అంత్యక్రియలు

హిందూపురం టౌన్, జనవరి 30 ప్రభాతవార్త

మడకశిర తాలూకా మనూరు గ్రామానికి చెందిన శంకర్‌నాయక్ (45) అనారోగ్యంతో బాధపడుతూ గత కొన్ని రోజులుగా హిందూపురం ప్రభుత్వాసుపత్రిలో చికిత్స పొందుతున్నాడు. దీంతో అతను చికిత్స పొందుతూ మృతి చెందగా విషయాన్ని కుటుంబసభ్యులకు తెలిపినా ఎవరూ రాకపోవడంతో హిందూపురం రూరల్ పోలీసులు విషయాన్ని లైఫ్‌వరల్డ్ చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు ఉదయ్‌కుమార్‌కు తెలపగా ఉదయ్‌కుమార్ మున్సిపల్ కమీషనర్ వెంకటేశ్వరరావు, లేపాక్షి సర్పంచు ఆదినారాయణల సహకారంతో శంకర్‌నాయక్ శవానికి అంత్యక్రియలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూర్తి, అనీఫ్, కౌషిక్, తదితరులు పాల్గొన్నారు.

నేడు వాహనాల వేలం

పరిగి, జనవరి 30 ప్రభాతవార్త : అక్రమ మద్యం తరలిస్తూ పట్టుబడిన వాహనాలకు మంగళవారం పరిగి పోలీసుస్టేషన్‌లో వేలం నిర్వహిస్తున్నట్లు ఎస్ఐ నరేంద్ర తెలిపారు. వేలంపాటలో పాల్గొనే వారు మధ్యాహ్నం 2 గంటలకు 3 వేల రూపాయల డిపాజిట్ నగదు, ఆధార్ కార్డు జెరాక్స్ కాపీ వెంట తీసుకుని రావాలని ఆయన తెలిపారు.

కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం

అవగాహన కల్పిస్తున్న దృశ్యం

గుమ్మఘట్ట, జనవరి 30 ప్రభాతవార్త : మండలంలోని అన్ని సచివాలయం పరిధిలో సూపర్ వైజర్‌లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిలు, హెల్త్ అసిస్టెంట్‌లు అవగాహన సమావేశం నిర్వహించారు. పిహెచ్‌సి గుమ్మఘట్ట వైద్యాధికారులు రమేష్, బాలాజీ నాయక్ ఆధ్వర్యంలో కలెక్టర్ సందేశం, సర్పంచు సందేశము చదివి ప్రతిజ్ఞ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ నెల 30 నుంచి ఫిబ్రవరి 13 వరకు సర్వే చేసి అనుమాన కుష్టు వ్యాధి లక్షణాలు గుర్తించటానికి ఇంటి ఇంటి సర్వేను ఎఎన్ఎంలు, ఆశావర్కర్లు చేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ మురళీధర్, గుమ్మఘట్ట సర్పంచు విజయలక్ష్మి, ఆయుర్వేద వైద్యులు డాక్టర్ రాధాకుమారి, ఆయా గ్రామాలలో సర్పంచులు, సూపర్‌వైజర్లు, ఎఎన్ఎంలు, ఎంఎల్‌హెచ్‌పిఎస్, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధిపై అవగాహన సదస్సు

బెలుగుప్ప, జనవరి 30 ప్రభాతవార్త : మండల కేంద్రంలోని సచివాలయంలో సర్పంచు సాలిబాయ్, డాక్టర్ కార్తిక్‌రెడ్డిల ఆధ్వర్యంలో కుష్టు వ్యాధి నిర్మూలన అవగాహన సదస్సును ఏర్పాటు చేశారు. కుష్టు వ్యాధి మైకో బ్యాక్టిరియా, లెఫ్ కీటకం ద్వారా కుష్టు వ్యాధి వస్తుందని, దానిని నిర్మూలించడానికి తగిన జాగ్రత్తలు, సలహాలు అందజేశారు. దాని లక్షణాలు చర్మంపై స్పర్శ తెలియకపోవడం, లింగ బేదం లేకుండా ఎవరికైనా రావచ్చు, రాగి మచ్చ, తెల్లమచ్చ, నల్లమచ్చలు లాంటి లక్షణాలు కలిగి ఉంటాయని, నరాలు,చర్మం, రోజురోజుకి క్షీణిస్తుంటుందని దాని ప్రభావం కుష్టు వ్యాధి బహిర్గతం కావడానికి మూడు సంవత్సరాలు పడుతుందని తెలియజేశారు. అందులో భాగంగా మహాత్మాగాంధీ 79వ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. తదనంతరం 1988-89 పూర్వ విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మహాత్మాగాంధీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన దేశానికి అందించిన సేవలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సూపర్‌వైజర్ వెంకటరమణ, ఏఎన్ఎం రాధ, ఆశావర్కర్లు, వాలెంటీర్లు, మల్లికార్జున, కృష్ణమూర్తి, శివ, దుర్గన్న, రామలింగ, పర్వతప్ప, మోహన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

భక్తితోనే మానవుడికి ముక్తి

శివమాల భక్తులతో వాల్మీకి సంఘం అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప

డి.హిరేహాళ్ జనవరి 30 ప్రభాతవార్త : భక్తితోనే మానవుడికి ముక్తి లభిస్తుందని అందులోనా శినామ స్మరణంతో మోక్షం లభిస్తుందని రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప తెలిపారు. సోమవారం ఆయన శివ మాలదారణ భక్తుల ఆహ్వానం మేరకు రాయదుర్గం పట్టణంలో శివ భక్తులు చేపట్టిన ఊరేగింపులో వినాయక కూడలిలో శివ భక్తులు చేసిన ప్రత్యేక పూజల్లో పాల్గొని ప్రసంగించారు. నేటి సమాజంలో మానవులు భకిన్తి పెంపొందించుకుని దేవుడి కృపకు పాత్రులై పుణ్యం పొంది భగవంతుడి ఆశీర్వాదం పొందాలని ఆయన సూచించారు. శివ మాలాదార భక్తులను అందరు ఆదర్శంగా తీసుకుని దైవ భక్తిలో ముందుకు సాగాలని శివనామ స్మరణంతో అందరికి ఎంతో మంచి జరుగుతుందని స్వాములు ఊరేగింపుతో ప్రజల్లో మరింత భక్తి పెరిగే అవకాశం ఉందన్నారు. ఈ నేపథ్యంలో శివ మాలాదారణ భక్తులు వేసిన శివస్వామి గజ్జల నాట్యంలో ఆయన స్వాములతో కలసి నృత్యం చేశారు. అనంతరం శివ మాలాదారణ స్వాములు వాల్మీకి సంఘం అధ్యక్షుడిని ఘనంగా సన్మానించారు. ఆయన స్వాములకు 15 కేజీల యాపళ్ళు అందించి భక్తు అన్నసంతర్పణకు రూ.5100 విరాళం అందించిన విషయం తెలిసిందే. ఈ కార్యక్రమంలో ఆయనతో పాటు ఆ సేవా సమితి ఉపాధ్యక్షులు మలకన్న, పైగేరి హమాలీ యూనియన్ గౌరవాధ్యక్షులు కురుబ గురుమాల్ శ్రీనివాసులు, హామాలీ సంఘం సభ్యులు నాగరాజు, గంగాధర తదితరులు పాల్గొన్నారు.

కుష్టు వ్యాధి నివారణపై ర్యాలీ

బొమ్మనహాళ్, జనవరి 30 ప్రభాతవార్త : మండల పరిధిలోని బొమ్మనహాళ్, శ్రీధరఘట్ట, పిహెచ్‌సిల పరిధిలోగల 15 సచివాలయాలలో జాతీయ కుష్టు వ్యాధి నివారణపై వైద్య సిబ్బంది ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. కుష్టు వ్యాధి ప్రాథమికంగా గుర్తించడానికి స్పర్శలేక పోవడం, చర్మంపై రాగి రంగు మచ్చలు రావడం లాంటి వారు సమీపంలోగల డాక్టర్లను సంప్రదించి పరీక్షలు నిర్వహించుకుంటే ప్రభుత్వం ఉచితంగా మందులు అందజేస్తుందని వైద్య సిబ్బంది ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో నేమకల్లు, బొమ్మనహాళ్, ఉంతకల్లు, ఉద్దేహాళ్, దేవగిరి, లింగదహాల్, ఏలంగి, శ్రీధరఘట్ట, గోనేహాల్, గోవిందవాడ, ధర్గాహొన్నూరు, బొల్లనగుడ్డం, కురవహల్లి గ్రామాలల్లో నిర్వహించినట్లు వైద్య సిబ్బంది తెలిపారు.

ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

చోళసముద్రంలో విచ్చలవిడిగా అనధికారిక లేఅవుట్లు

- పంచాయతీ నిబంధనలకు తూట్లు - అధికార ముసుగులో అక్రమ రిజిస్ట్రేషన్లు

చోళసముద్రంలో హైటెన్షన్ విద్యుత్ లైన్ల కింద వేసిన అక్రమ లేఅవుట్, నాగానిపల్లి వద్ద వేసిన 10 ఎకరాల అగ్రో లేఅవుట్, అనధికారికంగా వేసిన లేఅవుట్

లేపాక్షి, జనవరి 30 ప్రభాతవార్త

రియల్ ఎస్టేట్ ముసుగులో ఇష్టారాజ్యంగా ఎక్కడపడితే అక్కడ ఎలాంటి నిబంధనలు పాటించకుండా అది పవరైనా పక్కా ప్లాట్లుగా రాళ్లు పాతి ఇష్టారాజ్యంగా క్రయ విక్రయాలు చేస్తూ లక్షల సొమ్మును కోట్లలో దోచుకుంటున్నారు రియల్ ఎస్టేటర్లు. పంచాయతీ ఆదాయానికి గండికొడుతూ నిబంధనలకు విరుద్ధంగా అత్యంత ప్రమాదకరమైనటువంటి విద్యుత్ లైన్లు సైతం పట్టించుకోకుండా లేఅవుట్లు వేయడం మొదలుపెట్టారు. కనీసం చట్టానికి విరుద్ధంగా నిర్మిస్తున్న లేఅవుట్లలో యజమానులు మాత్రం భయం నా బయోడేటాలో లేదు అనే విధంగా ప్రవరిస్తున్నారు. మండలంలోని చోళసముద్రం పంచాయతీ ప్రధాన రహదారికి ఆనుకుని దాదాపు ఐదారు లేఅవుట్లకు పైగా వెంచర్లు వేసి ఇటు సక్రమ పద్ధతిలో రెవెన్యూ అధికారుల అనుమతులు అటు పంచాయతీ తీర్మానం లేకుండానే క్రయ విక్రయాలు జరుగుతున్నట్లు తెలుస్తోంది. ఓ లేఅవుట్‌లో అయితే ఏకంగా స్థలం మధ్యలో 33/11 కెవి అతి పెద్ద విద్యుత్ స్తంభాలు వున్నప్పటికి లేఅవుట్ ఏర్పాటు చేయడం ఎంత ప్రమాదకరమో తెలిసినప్పటికి స్థానిక అధికారులు గాని, జిల్లా యంత్రాంగంగాని పట్టించుకోకపోవడం, తెలిసినా నిద్రమత్తులో వుండడం లేఅవుట్ల పట్ల అధికారపార్టీ నాయకుల అండదండలు పుష్కలంగా వుండడంతో ఆ అనధికార లేఅవుట్ వైపు ఎవరు కన్నెత్తి చూడడంలేదు. ఆ పంచాయతీలోనే నాగానపల్లి గ్రామ సమీపంలో దాదాపు 10 ఎకరాలకు పైగా లేఅవుట్ లేదా ఆగ్రో ఫార్మింగ్ వెంచర్లు పెద్దఎత్తున నిర్మిస్తున్నప్పటికి ఎలాంటి అనుమతులు లేకపోయినా అధికారులు పట్టించుకోకపోవడంపై విమర్శలకు తావిస్తోంది. పంచాయతీ నిబంధనల మేరకు వ్యవసాయ భూమిని రెవెన్యూ అధికారుల ద్వారా వ్యవసాయేతర భూమిగా మార్చి 2016 చట్ట ప్రకారం అహుడా అనుమతులు తప్పనిసరిగా తీసుకోవాలి. అనంతరం పంచాయతీకి స్థలాన్ని బట్టి 10 శాతం రిజిస్ట్రేషన్ చేయడం లేదా మార్కెట్ విలువ ప్రకారం 14శాతం డబ్బుని పంచాయతీకి కట్టాల్సి వుంటుంది. ఆ లేఅవుట్లలో ఖచ్చితంగా మెయిన్ రోడ్డు 40 అడుగులు మిగిలిన రోడ్లు 30 అడుగులతో డ్రైనేజిలు, నీటి కొళాయిలు, లైసెన్స్ సర్వేయర్‌తో ల్యాండ్ స్కెచ్, తదితర దృవీకరణ పత్రాలను, పంచాయతీ నియమ నిబంధనలు కలిగిన అనుమతులు తీసుకోకుండా పంచాయతీ ఆదాయానికి గండికొడుతూ అధికారపార్టీ ముసుగులో కొంత మంది రియల్ ఎస్టేటర్లు సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో కొనుగోలుదారులకు ప్లాట్లను విక్రయిస్తున్నారు. ఇవి కొనుగోలు చేసే కొనుగోలుదారులు ఇలా అనుమతులు లేని లేఅవుట్లలో ప్లాటు కొనుగోలు చేయడం వల్ల భవిష్యత్తులో నిర్మాణాలు చేపడితే పంచాయతీ అనుమతులు లేని స్థలంపై అధికారులు చర్యలు తీసుకుంటారే తప్పా అనుమతులు ఇవ్వరు. పంచాయతీకి ఆదాయం సక్రమ పద్ధతిలో లేఅవుట్ల ద్వారా అందితే ఆ పంచాయతీ మరింత అభివృద్ధి చెందే అవకాశం వుంది. కొడికొండ నుండి హిందూపురం ప్రధాన రహదారి కావడంతో ఇక్కడ భూములకు విపరీతంగా డిమాండ్ పెరిగింది. ఇలాంటి రహదారిలో కేంద్ర, రాష్ట్ర, జిల్లా స్థాయి అధికారులు పర్యటిస్తూ వుంటారు. కనీసం వారు చూసి పరిశీలిస్తారన్న భయం కూడా లేనప్పుడు ఆ రియల్ ఎస్టేట్‌లకు ఏ నాయకుడు అండదండలు వున్నాయో జిల్లా స్థాయి అధికారి పరిశీలిస్తే తెలుస్తుంది. ఇలాంటి అనధికారిక నిర్మాణాలపై ప్రజాప్రతినిధులు, అధికారుల దృష్టి సారిస్తే లేఅవుట్లలో వచ్చే ఆదాయం ప్రజా సంక్షేమానికి ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. గతం నుండి ఈ పంచాయతీలలో వేసిన చాలా లేఅవుట్లకు సక్రమ పద్ధతిలో అనుమతులు లేక వాటి రికార్డులు కూడా రియల్ ఎస్టేటర్లు అందచేయకపోవడంతో ఆ కార్యాలయంలో కొన్ని స్థలాలకు సంబంధించిన రికార్డులు లేనట్లు సమాచారం. అయితే ఇప్పటికైనా జిల్లా స్థాయి అధికారులు అనధికార లేఅవుట్లపై తనిఖీ నిర్వహించి తగు చర్యలు తీసుకుని పంచాయతీ ఆదాయాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఎంతైనా వుంది.

పంచాయతీ కార్యదర్శి వివరణ :

తాను ఈ పంచాయతీ విధులకు వచ్చినప్పటి నుండి అనధికారంగా రెండు లేఅవుట్లు ఏర్పాటు చేస్తున్నారని పంచాయతీ అనుమతులు తీసుకోవాలని తెలిపామన్నారు. అనుమతులు పొందకపోతే నోటీసులు ఇచ్చి లేఅవుట్లను తొలగిస్తామని హెచ్చరించినట్లు పంచాయతీ కార్యదర్శి నాగేంద్ర పేర్కొన్నారు. గతంలో వేసిన లేఅవుట్లకు తన దగ్గర ఎలాంటి రికార్డులు లేవని వాటిని కూడా పరిశీలించి చర్యలు తీసుకుంటామని తెలిపారు.

చిరుధాన్యంతో ఆరోగ్యం...ఎమ్మెల్యే కాపు

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాపు ,చిరుధాన్యాల ధాన్యాల బ్యానర్ ప్రదర్శిస్తున్న దృశ్యం

డి.హిరేహాళ్ జనవరి 30 ప్రభాతవార్త

మన పూర్వీకులు చిరుధాన్యాలను ఆహారంగా తీసుకోవడంవల్ల ఆరోగ్యవంతులుగా నిండు నూరేళ్ళు జీవించేవారని రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వవిప్ కాపు రామచంద్రారెడ్డి తెలిపారు. సోమవారం డి.హిరేహాళ్ మండలం సోమలాపురం రైతు భరోసా కేంద్రంలో సర్పంచు సుదర్శన్‌రెడ్డి అధ్యక్షతన అంతర్జాతీయ చిరుధాన్యాల సంవత్సరం, చిరుధాన్యాల సాగు విస్తరణ, ఆవస్యకతపై రైతులకు అవగాహన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే కాపు ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ చిరుధా న్యాలు కొర్రలు, ఉద్దులు, ఆరుకలు, సాములు, వులవలు, అలసందలు లాంటివి పండించి అందరి మెరుగైన ఆరోగ్యం పంచాలని ఎమ్మెల్యే రైతులకు వివరించారు. వాటిసాగుకు తక్కువ వర్ష పాతం చాలని ఈ చిరుధాన్యం అధిక ఉష్ణోగ్రతల్లోనూ పండుతుందంని క్రిమి కీటకాలకు పంటలు తట్టుకోగలవని అన్నదాతకు ఈ పంటలు తక్కువ ఖర్చుతో లాభదాయకమని ఆయన చెప్పారు. చిరుధాన్యాలను తినడం వల్ల మధుమేహం లాంటి వ్యాధులు నియంత్రణలో ఉంటాయని, ఆహార భద్రతతో పాటు అంతర్జాతీయ సంబంధాలకు తృణధాన్యాలు ప్రాముఖ్యతగా నిలుస్థాయని ఎమ్మెల్యే కాపు రైతులకు సూచించారు. ఈ ఎంపీడీఓ భాస్కర్‌బాబు, తహశిల్దార్ సుబ్రమణ్యప్రసాద్, ఏడీ లక్ష్మనాయక్, సచివాలయ, ఆర్బీకే సిబ ంబది, రాయదుర్గం మార్కెట్‌యార్డ్ చైర్మెన్ బోజరాజునాయక్, వైకాపా మండల కనీవనర్ హొన్నూరుస్వామి, గుమ్మగట్ట జెడ్పీటీసీ మహేష్, మైనార్టీ నాయకులు రహంతుల్ల, సర్పంచులు శ్రీనివాసులురెడ్డి, పరమేశ్వర్, వైకాపా నాయకులు రాళ్ళ తిమ్మారెడ్డి, అంజిరెడ్డి, వీరశేఖరప్ప, శిరామరెడ్డి, శివలింగ, తొండవెంటేశులు, ఖాశీంపీర, చిన్న ఆంజనేయులు, జయరామరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, హెచ్.కె.హనుమంతరెడ్డి, వెంకటరెడ్డి, రవి, శివారెడ్డి, శ్రీరాములు, గంగిరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

లీజుపై ప్రభుత్వం స్పష్టం చేయాలి...రాంభూపాల్

రైతులతో మాట్లాడుతున్న సిపిఎం జిల్లా కార్యదర్శి రాంభూపాల్

డి.హిరేహాళ్ జనవరి 30 ప్రభాతవార్త : ఆదాని సోలార్ ఎనర్జీ భూముల లీజు కోసం డి.హిరేహాళ్, బొమ్మనహాళ్, కణేకల్లు మండలాల్లో సేకరిస్తున్న 18 వేల ఎకరాల భూముల లీజు వ్యవహారంపై ప్రభుత్వం వెంటనే తన వైఖరిని స్పష్టం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వి.రాంభూపాల్ డిమాండ్ చేశారు. సోమవారం ఆయన డి.హిరేహాళ్ మండలం మురడి గ్రామంలో ఆయన సిపిఎం బృందంతో కలసి సోలార్ ఏర్పాటకు లీజుకు భూముల ఇస్తున్న పలువురు రైతులను కలుసుకుని భూముల విషయం లీజు వ్యవహారం తదితర విషయాలను రైతులను విచారించి తెలుసుకున్నారు. ఆ సంస్థ సభ్యులు ఎకరాకు రూ.30వేలు లీజిస్తామని తెలిపి తమ నుండి తమ సంబందించిన దృవీకరణ ప్రతాలు, పాసుపుస్తకాల జిరాక్స్ పత్రాలు తీసుకున్నట్లు రైతుల సిపిఎం బృందం సభ్యులకు తెలిపారు. సంస్థ వారు 30 సంవత్సరాలు లీజు ఒప్పందం కుదుర్చుకోవాలని ఆ కాలానికి రైతుల లీజు కిచ్చిన భూములకు ప్రభుత్వం నుండి ఎలాంటా రాయతీలు, పరిహారం అందవని తహశిల్దారు సమక్షంలో ఎమ్మెల్యే తెలిపారని రైతులు వివరించారు. ఈ సందర్భంగా సిపిఎం కార్యదర్శి మాట్లాడుతూ ఆదాని కంపెని ప్రపంచ వ్యాప్తంగా అప్రతిష్టపాలై ఆర్థిక వ్యవహారాల్లో పలు అక్రమాలకు పాల్పడినట్లు నివేదికలు స్పష్టం చేస్తున్నాయన్నారు. ఈ పరిస్థితుల్లో ఆదాని సోలార్ ఎనర్జీ భూముల లీజు ఒప్పందాలపై ప్రభుత్వం స్పష్టం చేకతప్పదని ఆయన ఈ సందర్భంగా ప్రభుత్వంను డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం సీనియర్ నయకులు ఎన్.నాగరాజు, జిల్లా కమిటీ సభ్యులు బి.మల్లికార్జున, ఎం.మల్లికార్జున, పార్టీ నాయకులు మధు, తిమ్మరాజు, శంకర్, అంజి, పినాగరాజు, రమేష్, ఎస్ఎఫ్ఐ నాయకులు వంశీ తదితరులు పాల్గొన్నారు.

వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళం

వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించిన వాల్మీకి సంఘం అధ్యక్షులు

డి.హిరేహాళ్ జనవరి 30 ప్రభాతవార్త : మహర్షి వాల్మీకి విగ్రహం ఏర్పాటుకు విరాళం అందించి చేదోడుగా నిలచిన రాయదుర్గం వాల్మీకి సంక్షేమ సేవా సమితి అధ్యక్షులు నాయకుల బండి క్రిష్టప్ప మరోసారి మానవత్వం చాటుకున్నారు. వివరాల్లోకి వెళ్తే సోమవారం రాయదుర్గం నియోజకవర్గం కణేకల్లు మండలం గణిగెర గ్రామంలో మహర్షి వాల్మీకి ఏర్పాటుకు ఆగ్రామ వాల్మీకి సంఘం సభ్యులు ఆయన్ను కలుసుకుని వివరించడంతో విగ్రహం ఏర్పాటుకు సహకారం అందించారు. మహర్షి వాల్మీకి విగ్రహం ఎలా ఉండాలి ఎక్కడ నుండి తెస్తున్నారు, చూడగానే చూపరులను, భక్తులను ఆకట్టుకునేలా ఉండే విదంగా విగ్రం తయారు చేయించాలని ఆసంఘం సభ్యులకు తెలిపారు. అనంతరం మహర్షి విగ్రం ఏర్పాటుకు ఆయన రూ

03ATP30_03ATP30.qxd 30-01-2023 PM 10:56 Page 1

మహాత్ముల ఆశయాలు ఆదర్శాలను పాటిద్దాం
- మాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి

అనంతపురం అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త

మహాత్ముల ఆశయాలను వారి ఆదర్శాలను పాటిద్దామని మాజీ శాసన సభ్యులు వైకుంఠం ప్రభాకర్ చౌదరి పేర్కొన్నారు. సోమవారం అనంతపురం అర్బన్ తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా చిత్రపటానికిమాజీ శాసనసభ్యులు వైకుంఠం ప్రబాకర్ చౌదరి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మహానీయులజీవితాలను వారి ఆదర్శాలను యువత ఆదర్శంగా తీసుకో వాలని పేర్కొన్నారు. గాంధీ తాను నమ్మిన సిద్దాంతం కోసం చివరి వరకు పోరాడారని పేర్కొన్నారు. సత్యం, అహింసలను ఆయుధాలుగా మలుచుకుని, బ్రిటీష్ వారి కబంధ హస్తాల నుంచి స్వాతంత్ర్య సాధనకు కృషి చేశారని పేర్కొన్నారు. సమాజం మహానీయులను మరువరా దన్నారు. కార్యక్రమంలో టీడీపీ నగర అధ్యక్షులు మారుతి కుమార్‌గౌడ్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి దేవళ్ల మురళీ, టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు నాగరాజు, టిడిపి అధికార ప్రతినిధి సరిపూటి రమణ, నగర అధ్యక్షురాలు విజయశ్రీరెడ్డి, తెలు గు మహిళ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి టి.స్వప్న, బుల్లె శివబాల, గోపాల్‌గౌడ్, రాయల్ రఘు, సుధాకర్ యాదవ్, వెంకటేష్, శ్రీనివాస్ చౌదరి తదితరులు పాల్గొన్నారు.

గాంధీజీకి నివాళులు అర్పిస్తున్న టీడీపీ నేతలు

మహాత్మా గాంధీ వర్ధంతి నివాళిగా జెకె వేద ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉర్దూ స్కూల్‌లో సేవా కార్యక్రమాలు

అనంతపురం న్యూటౌన్, జనవరి 30 ప్రభాతవార్త

జెకె వేదా ఫౌండేషన్ చైర్‌పర్సన్ జ్యోతి ఆధ్వర్యంలో సోమవారం అనంతపురం నగరంలో 26వ డివిజన్‌లోని షహతాజ్ మున్సిపల్ ఉర్దూ పా ఠశాలలో చదువుతున్న 40 మంది విద్యార్థులకు నోట్‌బుక్కు, ఎగ్జామ్ పా డ్స్, పెన్నులు, పెన్సిళ్లు వంటివి ఇవ్వడం జరిగింది. స్కూల్ హెచ్ఎం తస్లీ మ్ ఖానుమ్ నిర్వహణలో టీచర్ హెచ్.ఫాతిమున్నిసా అతిథులకు స్వాగతం పలుకగా, జేకె వేదా ఫౌండేషన్ చైర్‌పర్సన్ అండ్ జెకె ఇండస్ట్రీస్ అధినేత్రి జ్యోతి, మహాబోది సాహిత్య వేదిక, అధ్యక్షులు దాసన్న గారి కృష్ణమూర్తి, కార్యక్రమ అధ్యక్షులుగా హెచ్ఎం శాంతి ఆంజినేయులు, ముఖ్య అతిథిగా రూ రల్ డెవలప్‌మెంట్ ట్రస్టు డైరెక్టర్ గంగప్ప విచ్చేశారు. మా తెలుగు తల్లికి మల్లెపూదండ, లబ్ పే ఆతీ హై దూ బంకే ఉర్దూ ప్రార్థనా గీతా లతో కార్యక్రమం ప్రారంభించా రు. అనంతరం మహాత్మా గాంధీ వర్ధంతిని నిర్వహించారు. తొలు త ఫౌండేషన్ చైర్మన్ జ్యోతి వి ద్యార్థుల నుద్దేశించి మాట్లా డా రు. అనంతరం శాంతి ఆంజి నే యులు, ఆర్డిటి గగప్పలను శాలు వాలతో ఘనంగా సత్కరించారు.

శాంతి ఆంజినేయులు, ఆర్డిటి గగప్ప లను శాలువాల సత్కరిస్తున్న దృశ్యం

టిడిపి నుంచి పలువురు వైసీపీలో చేరిక - సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి

శింగనమల, జనవరి 30 ప్రభాతవార్త

మండలపరిధిలోని సి-బండమీదపల్లి గ్రామానికి చెందిన పలువురు సోమ వారం సింగిల్ విండో అధ్యక్షులు బొమ్మనశ్రీరామిరెడ్డి ఆధ్వర్యంలో వైసీపీలో చేరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సంక్షేమ పథకాలు అమలును చూసి వైసీపీలో చేరుతున్న ట్లు తెలిపారు. చేరిన వారిలో టిడిపికి చెందని మంజుళ, వడ్డే నెట్టికంటి, నీరు గంటి శ్రీనివాసులు, బిల్లే నాగరాజు, శేఖర, వీరాంజినేయులు, గోగుల రామా ంజినేయులు, చిన్నవెంకటేష్, చౌడప్ప, దేరంగుల రామాంజినేయులు, మం జుళ శేఖర, సంజీవ, వీరాంజినేయులు, మొత్తం 12 కుటుంబాలు వైకాపా తీర్థం పుచ్చుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. రాష్ట్ర ముఖ్య మంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అర్హులై నప్రతి ఒక్కరికీ అందిస్తున్నారని కులాలకు, మతాలకు, పార్టీలకు అతీ తంగా సంక్షేమ పథకాల అమలు తీరును చూసి తాము వైఎస్ఆర్ సిపి లో చరుతున్నట్లు తెలిపారు. శింగనమల నియోజకవర్గం అభివృద్ధి కొరకు ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మా వతి చేస్తున్న కృషిని మరింత కొనసాగా లంటే మరోసారి ఎమ్మెల్యే జొన్నల గడ్డ పదామవతిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సన్నమ ల్లయ్య, జయరాముడు, ఆదెప్ప, వెంకటరమణ తదితరులు పాల్గొన్నారు.

వైసీపీలో చేరిన వారితో బొమ్మనశ్రీరామిరెడ్డి

ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు కేటాయించాలి
- పాడిగింపు కాదు దుర్వినియోగం చేయకండి - ఎస్సీ, ఎస్టీ జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి

అనంతపురం న్యూటౌన్, జనవరి 30 ప్రభాతవార్త

ఎస్సీ, ఎస్టీలను అభివృద్ధి చేయడానికి సబ్‌ప్లాన్ నిధులు మంజూరు చేస్తే వాటిని దుర్వినియోగం చేయడమేమిటని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసి రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి ప్రశ్నించారు. సోమవానం నగరంలోని భారత రాజ్యా ంగ నిర్మాత డాక్టర్ బిఆర్.అంబేద్కర్ విగ్రహం ముందు ఎస్సీ, ఎస్టీ సబ్‌ప్లాన్ నిధులు పక్కదరాణ పడుతున్నాయని నిరసన తెలిపారు. అనంతరం సాకే హరి మాట్లాడుతూ.. దళిత, గిరిజనులను అభివృద్ధి పథంలో తీసుకురా వడా నికి ప్రత్యేక నిధులు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కేటాయిస్తున్నాయని గొప్పలు చెపుపకు టున్నాయి. బడ్జెట్ సమావేశాల్లో వందల కోట్ల నిధులు కేటాయి ంపని పత్రికల్లో పెద్ద అక్షరా ల తో ప్రకటనలిస్తూ మోసం చేస్తు న్నారని వాపోయారు. ఈ కార్య క్రమంలో జేసి నాయకులు రేఖ లకుంట రామాంజినేయులు, రామకృష్ణ, వరి కూటి కాటమ య్య, ప్రతాప్, గణేష్ నాయ క్, మలో బులేసు, చెన్నకేశవ, బాల బొజ్జి, రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న సాకే హరి

ఎరువులు మోతాదుకు మించి చల్లరాదు - జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

శింగనమల, జనవరి 30 ప్రభాతవార్త

రైతులు ఎరువులను మోతాదుకు మించి చల్లరాదని జిల్లా వ్యవసాయ అధి కారి చంద్రనాయక్ పేర్కొన్నారు. సోమవారం మండల పరిధిలోని చక్రా యో ఎట, కల్లుమడి గ్రామాలలో వరి పొలాలను ఆయన పరిశీలించారు. ఈ సంద ర్భంగా ఆయన రైతులతో మాట్లాడుతూ. .రైతులు పిఎం కిసాన్ ఇకెవైసి వెం టనే పూర్తి చేసుకోవాలని, పంట సాగు దృవీకరణ పొందిన రైతులకు బ్యా ంకులో క్రాప్‌లోన్ ఇప్పించాలని సూచించారు. పచ్చిరొట్టె ఎరువుల ఉప యో గాల గురించి తెలిపారు. వరి మాగానుల్లో మొక్క జొన్న పంట, పంట మారి ్పడి గురించి రైతులకు వివరించారు. మండల వ్యాప్తంగా అన్ని రైతు భరోసా కేంద్రాల్లో రైతులకు ఎరు వులు అందుబాటులో ఉంచామని ఆ యన తెలిపారు. రబి సీజన్‌లో పంట సాగు చేసిన ప్రతి రైతు పంట నమోదు చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి చి న్నమ్మ, వ్యవసాయ సిబ్బంది అమ ్ంష్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలిస్తున్న జిల్లా వ్యవసాయ అధికారి చంద్రనాయక్

సాయిట్రస్టు ఆధ్వర్యంలో శివ మాళధారులచే ద్వాదశ లింగార్చన

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

పవిత్ర మాఘమాసం రెండవ సోమవారం పురస్కరించుకుని సాయిట్రస్టు ఆధ్వర్యంలో అశోక్ నగర్‌లోని హరిహర దేవాల య ంలో సోమవారం ప్రత్యేక పూజ లు నిర్వహించారు. శివ మాలధా రులచే తెల్లవారుజామున ఏకా దశ మహన్యాస రుద్రాభిషేకం అనంతరం వారిచే ద్వాదశ లింగాల అర్చన, పూజ, హారతి, నివేదం తదితర కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం భ క్తులకు, శివ మాలధారులకు భక్ష కార్యక్రమం నిర్వహించారు. బిక్ష దాతలుగా అనంతపురం బ్రైట్ కోచింగ్ సెంటర్ అధినేత ఆర్థిక సాయం అందించారని ఇ లా మాఘ మాసంలోని ప్రతి సోమవారం కూడా శివ మాలధారులచే ప్రత్యేక పూజలు ఉంటాయని సాయిట్రస్టు అధ్యక్షులు విజయసాయి కుమార్ తెలి పారు. ఈ కార్యక్రమంలో మనూరు నాగరాజు, ఆలయ ధర్మకర్త రవికు మా ర్, పద్మలత, సాయిట్రస్టు సిబ్బంది నారాయణ, తదితరులు పాల్గొన్నారు.

ద్వాదశ లింగార్చన చేయిస్తున్న దృశ్యం

కుష్టువ్యాధిపై అవగాహన కార్యక్రమం
- ఎంపిడిఓ నిర్మలాకుమారి

శింగనమల, జనవరి 30 ప్రభాతవార్త

మండల కేంద్రంలోని గ్రామ సచివాలయంలో మహాత్మాగాంధీ వర్ధంతి సందర్భంగా డాక్టర్ శంకర్‌నాయక్ ఆధ్వర్యంలో స్పర్శ కుష్టు వ్యాధిపై అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు ఎంపిడిఓ నిర్మలాకుమారి పేర్కొ న్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా పరిషత్ హైస్కూల్ ప్రధా నోపాధ్యాయురాలు సుజాతమ ్మ, గ్రామ సర్పంచు నాగమునెమ్మ పాల్గొ న్నా రు. ఈ సందర్భంగా ఎంపిడిఓ మాట్లాడుతూ.. కుష్టువ్యాధిని మందులు వాడటం వల్ల పూర్తిగా నయం చేసుకోవచ్చని, ఈ వ్యాధి ఉన్న వారి పట్ల వివక్షత చూపరాదన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ కార్యదర్శి రామాం జినేయులు, మండల వైద్యాధికారి ఫిర్దోషిబేగం, సూపర్‌వైజర్ సుధాకర్, సిహెచ్ఓ శివప్రసాద్, పుణ్యవతి, అప్సరభాను, ఎఎన్ఎం శైలజా, ఐసిడిఎస్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎంపిడిఓ నిర్మలాకుమారి

దినపత్రిక పఠనంలో సుదిక్ష రెడ్డి మేటి

శింగనమల, జనవరి 30 ప్రభాతవార్త

జిల్లా కేంద్రంలోని ఆర్ట్స్ కాలేజీలో జరిగిన బాలోత్సవ కార్యక్రమంలో దినపత్రిక పఠనంలో సీనియర్స్ విభాగంలో శింగనమల మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న పత్తి సుదిక్షరెడ్డి మొదటి బహుమతి సాధించింది. ఈ సందర్భంగా విద్యార్థిని సుదీక్ష రెడ్డి మాట్లాడుతూ.. ఈ బహు మతి రావడానికి కృషిచేసిన ఉపాధ్యాయులకు, తల్లిదండ్రు లకు ధన్యవాదాలు తెలిపింది. అనంత బాల ఉత్సవాలలో నాకు మొదటి బహుమతి రావడం ఆనందదాయకమని తెలిపింది.

పత్తి సుదిక్షరెడ్డి

నగర పాలక సంస్థలో గ్రీవెన్స్

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త

అనంతపురం నగర పాలక సంస్థలో ఉదయం జరిగిన గ్రీవె న్స్‌లో బడుగు బలహీన వర్గా లకు చెందిన మున్సిపల్ కార్మి కుల సమస్యలు వెంటనే పరిష్క రించాలి, అక్షరజ్ఞానం తెలి యని కార్మికులకు ఎఫ్ఆర్ఎస్ విధానం నుంచి మినహాయింపు కల్పించాలని సిఐటియు ఓల్డ్ టౌన్‌నగర ప్రధాన కార్యదర్శి వెంకటనారాయణ, మున్సిపల్ యూనియన్‌రాష్ట్ర అద్యక్షులు నాగభూషణ,జిల్లా అధ్యక్షులు ఎటిఎం నాగరాజు, జిల్లా కోశాధికారి బత్తల ఆదినారాయణ, నగర అధ్యక్షులు బండారు ఎరిస్వామి, ఉపాధ్యక్షులు శేషేంద్రకుమార్, ఇంజినీరింగ్, పారిశుద్ధ్య కమిటీ సభ్యులు, కార్మికులు కలిసి డిప్యూటీ కమిషనర్ సావిత్రికి, డిప్యూటీ మేయర్ వాసంతి సాహిత్యకి వినతిపత్రం అందజేశారు.

గ్రీవెన్స్‌లో మాట్లాడుతున్న సిఐటియు నాయకులు

సెక్టార్ లెవెల్ సమావేశం

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలో ఐసిడి ఎస్ అర్బన్ ప్రాజెక్టు, సెక్టార్ లెవెల్ సమావేశం నిర్వహించారు. ఈకార్యక్రమానికి ఎస్‌బిసిసి జిల్లా సమన్వయ కర్త డాక్టర్ నాగేంద్ర హాజరై బాల్య వివాహాలు, కిషోర్ బాలికల రక్త హీనతపై, బాల్య వివాహాల వల్ల కిలిగే నష్టాలను అలాగే బాల్య వివాహాలకు గల కారణాలను తెలియజేశారు. అలాగే పిల్లలకు పౌష్టికాహార లోపం వలన కలిగే అనర్థాలను, బరువు తక్కువ పిల్లలు, తక్కువ ఎత్తు పిల్లలపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి సిడిపిఓ లలిత, సూపర్‌వైజర్ అనురాధ, అంగన్‌వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.

హాజరైన అంగన్‌వాడీ కార్యకర్తలు

ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కరినికే స్పందన కార్యక్రమం - అనంత తహశీల్దార్ శ్రీధరమూర్తి.

అనంతపురం రూరల్, జనవరి30ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం లోని ప్రజలు, రైతుల సమస్యలు పరిష్కారం కోసమే ప్రతి సోమ వారం మండల స్థాయిలో స్పం దన కార్యక్రమం నిర్వహిం చడం జరుగుతుందని అనంత తహశీ ల్దార్ శ్రీధరమూర్తి తెలి పారు. సోమవారం మండల కార్యాలయంలో ఆయన స్పం దన కార్యక్రమం నిర్వ హించి ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకంచారు. ఈ స్పందన కార్యా మ్రానికి వివిధ సమస్యలకు గల 3 ఫిర్యాదులు వచ్చాయని ఆయన తెలిపారు. స్పం దనలో వచ్చిన ఫిర్యాదుల ఎప్పటికి అప్పుడే పరిష్కరానికి కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల అగ్రీ అడ్వైజర్ బో ర్డు చైర్మన్ ఆలమూరు సుబ్బారెడ్డి, ఆర్ఐ విష్ణు,వ్యవసాయశాఖ విస్తరణ అధికారి మురళికృష్ణ,సీనియర్ అసిస్టెంట్ ఈశ్వర్‌రెడ్డి,ఈఓఆర్‌డి అలివేల మ్మ,హర్టికల్చర్ అధికారి చందన,ఏపిఎం నల్లప్ప,హౌసింగ్ ఏఈ పవన్,వె టర్నరీ అధికారి ఉషా, ఐసిడిఎస్ సూపర్ వైజర్లు, తదితరులు పాల్గొన్నారు.

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వికరిస్తున్న తహశీల్దార్ శ్రీధరమూర్తి

వడ్డెర్లకు చట్టసభల్లో ప్రధాన ప్రాధాన్యత కల్పిస్తాం
- యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌ను కలిసిన దేవళ్లమురళీ సంఘం నాయకులు - యువగళం పాదయాత్రలో వడ్డెర్లకు లోకేష్ హామీ - లోకేష్‌కు ధన్యవాదాలు తెలిపిన దేవళ్ల మురళీ

అనంతపురం అర్బన్, జనవరి 30 ప్రభాతవార్త

చట్టసబల్లో వరదలకు ప్రాధాన్యత కల్పిస్తామని తెలుగు దేశ పార్టీ జాతీయ కార్యదర్శి నారా లోకేష్ వడ్డెర్లకు హామీ ఇచ్చారు. యువకులం పాదయాత్రలో ఉన్న నారా లోకేష్‌ను సోమవారం తెలుగుదేశంపార్టీ రాష్ట్ర కార్యదర్శి వడ్డెర కార్పోరేషన్ మాజీ చైర్మన్ దేవళ్లమురళీ అనంతపురంజిల్లా వడ్డెర సంఘం అధ్యక్షులు దలవాయి వెంకట నారాయణ, సీమెంట్ పోలన్న, కోశాధికారి పెద్ద మారెప్ప, నగర అధ్యక్షులు దేరంగుల మల్లికార్జున జిల్లా ప్రధాన కార్యదర్శి జరిపిటి కృష్ణమూర్తి జిల్లా ఉపాధ్యక్షుడు కుంచపు వెంకటేష్, జిల్లా ప్రచార కార్యదర్శిచల్లా రామాంజినేయులు, యువజన అధ్యక్షులు దాలవాయి వెంక టేష్ తదితరులు కాలిశారు.

ఈ సందర్భంగా రాష్ట్రంలో 30 లక్షల పై చిలుకు జనాభా కలిగిన వడ్డెర్లను తెలుగు దేశం పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే గుర్తించాలని వడ్డరులకు రాజకీయ ప్రాధాన్యతతోపాటు వడ్డెరలను ఎస్టి జాబితాలో చేర్చాలని అదే విధంగా వడ్డెర్లకు క్వారీలను కాంట్రాక్టు పను ల్లో ప్రాధాన్యత కల్పించాలని నారా లోకేష్‌ను దేవళ్ల మురళీ కరారు. సాను కూ లంగా స్పందించిన నారా లోకేష్ అధికారంలోకి రాగానే వడ్డెర కులానికి అన్ని విధాలా అండగాఉంటామని ఆయన అన్నారు. గత ప్రభుత్వం హ యాం లో వడ్డెర కార్పోరేషన్ చైర్మన్‌గా ఉన్న మురళీ తన పదవి కాలంలో వడ్డె ర్లకు రుణాల మంజూరు ఆదరణ పథకం ద్వారా పనిముట్ల పంపిణీ ద్వారా ఎంతో అండగా నిలిచార నిమ ఉరళీ 20 ఏళ్ల కృషివల్లే తెలుగు దేశం పార్టీ వడ్డెర్లను గుర్తి స్తుందని వడ్డెర సంఘం నా య కులు తెలుగు దేశం పార్టీ అధి ష్టానానికి ధన్య వాదాలు తెలిపారు. ఈ సం దర్భంగా దేవల మురళీ మాట్లాడుతూ.. వడ్డెర్లను గుర్తిస్తూ చట్ట సభల్లో అవ కాశం కల్పిస్తామని నారా లోకేష్ హామీ ఇవ్వడం శుభ పరిణామం వచ్చే ఎన్ని కల్లో వందకి వంద శాతం వడ్డెర్లకు రాజకీయ ప్రాధా న్యత తెలుగు దేశం పార్టీ కల్పిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అంతేకాకుండా 2024లో టిడిపి అధికారంలోకి వస్తే వడ్డెర్లను ఎస్టీ జాబితాలో చేరుస్తామని పార్టీ అధిష్టానం తెలిపినట్లు ఆయన పేర్కొన్నారు.

మాట్లాడుతున్న టీడీపీ నేతలు

భూమిలేని నిరుపేద దళితులకు భూ పంపిణీ చేయండి
- స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌ని కోరిన ఎపి ఎమ్మార్పిఎస్ జిల్లా కమిటీ

అనంతపురం న్యూటౌన్, జనవరి 30 ప్రభాతవార్త

అనంతపురం జిల్లాలో భూమి లేని నిరుపద దళిత కుటుంబాలకు భూ పంపిణీ చేయాలని ఏపి ఎమ్మార్పిఎస్ జిల్లా కమిటీ సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి సెల్వరాజన్‌ని కోరడం జరిగింది. ప్రభుత్వం వారు చేపట్టిన ఎనిమిది విడత భూ పంపిణీ కార్యక మంలోనిజమైన అర్హులకు న్యాయం జరగలేదని, జిల్లా వ్యాప్తంగాచాలా గ్రామాల్లో రాజకీయ ఒత్తులు కారణంగా భూ పంపిణీ కార్యక్రమం తప్పుదావ పడుతుందని ఏపి ఎమ్మార్పిఎస్ నాయకులు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపి ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షులు జెన్నే చిరంజీవి మాట్లాడుతూ.. కళ్యాణ దుర్గం రెవెన్యూ డివిజన్ బ్రహ్మ సముద్రం మండలం, కన్నేపల్లి గ్రామంలో 110 ఎకరాలు ప్రభుత్వ భూమి కలదని సర్వే నెంబర్ 368-2 379 -214-76 283-2బి ఈ సర్వే నెంబర్‌లో 110 ఎకరాలు ప్రభుత్వ భూమి కలదు. ఇది కేవలం కొంత మంది భూ స్వాముల చేసుకుంటూ జీవనం గడుపుతున్నారు.

ఈ భూమిని భూమి లేని నిరుపేద దళిత గిరిజనులకు పంపిణీ చేయకుండా ప్రభుత్వ అధికారులు నిర్లక్ష్యం వహిసు్తన్నారు. గతంలో ఎన్నో సార్లు ఈ విషయంపై ఆర్డిఓకి, ఎమ్మార్వోకి, విన్నవించుకున్న న్యాయం జరగలేదు. కావున అర్హులైన కన్నే పల్లి గ్రామంలో ఉన్నటు వంటి ప్రతి దళిత కుటుంబాలకు భూ పంపిణీ కార్యక్రమం చేయా లని లేని పక్షంలో ఆ కుటుం బాలకు న్యాయం జరిగేంత వర కు ఏపి ఎమ్మార్పిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున పోరా టాలు చేస్తామని హెచ్చరి ంచారు. ఈ కార్యక్ర మంలో ఎమ్మార్పిఎస్ జిల్లా యువసేన ప్రధాన కార్యదర్శి రాళ్లపల్లి చంద్రశే ఖర్, కళ్యా ణదుర్గం తాలూకా అధ్యక్షులు పాలవాయి సుధాకర్, రాప్తాడు నియోజకవర్గ అధ్యక్ష తూముచెర్ల, సాకే నరసింహులు, బ్రహ్మసముద్రం మండల ఇన్‌చార్జ్ కన్నేపల్లి రమేష్, చంద్ర, గోవిందప్ప, మల్లేసి, శివలింగ, మహేష్, గిరీష్, ఎం.మహేష్, కన్నేపల్లి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కోరుతున్న ఎమ్మార్పిఎస్ నేతలు

పంటల్లో దిగుబడులను పెంపొందిస్తూ రైతును శాస్త్రవేత్తగా తీర్చిదిద్దుతాం
- వ్యవసాయశాఖ కమీషనరేట్ ఏడీఏ పూర్ణచంద్రరావు - సోరకాయలపేటలో పొలంబడి

పామిడి, జనవరి 30 ప్రభాతవార్త

పంటల్లో దిగుబడులను పెం పొందిస్తూ రైతులను శాస్త్రవేత్తగా తీర్చిదిద్దుతామని వ్యవసాయశాఖ కమీషనరేట్ ఏడిఏ పూర్ణచం ద్రరావు పేర్కొన్నారు. మండల పరిదిలోని సోరకాయలపేటకు చెందిన రైతు నాగయ్య పొలం లో సోమవారం మండల వ్యవసాయ అధికారిణి లీనా వసుంధర ఆద్వర్యంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా పూర్ణచంద్రరావు మాట్లాడుతూ తక్కువ పెట్టుబడితో ఎక్కువ దిగుబడులు సాధించేలా రైతుల్లో అవగాహణ పెంపొం దిస్తూ ఆరోగ్యకరమైన పంటను పెంచటమే తమ లక్ష్యం అన్నారు. పంట సాగులో రైతు విత్తనం విత్తే ముందు విత్తనశుద్ధి చేసుకో వాలని తెలియజేస్తూ పంట పొలంలో విత్త పురుగులను కాపాడుకోవటం ద్వార శత్రు పురుగుల ఉద్భతిని తగ్గించుకోవచ్చని సూచించారు. వ్యవసాయ సాగు పద్దతు లు, పాటించు విధానాలపై అవగాహణ కల్పిస్తూ రసాయన ఎరువులను తగ్గించటం, ధీర్ఘకాలిక, స్వల్పకాలిక ప్రయోజనాలు, చీడపు రుగులు, కలుపు నివారణ, దిగుబడులను పెంచుకోవటానికి మెలుకువలు, సమగ్ర పంటల పోషణ యాజమాజ్యంపై రైతుకు ప్రయోగాత్మకంగా వివరిం చారు. ఈకార్యక్రమంలో ఆత్మా పిడి మద్దిలేటి, గుత్తి ఏడిఏ నారాయణ నాయక్, టెక్నికల్ అసిస్టెంట్స్ ప్రవీణకుమార్, శంకర్, రాజేష్‌నాయక్, స్థానిక సర్పంచ్ నాగేశ్వర్‌రెడ్డి, ఏఈఓలు శ్రీనివాస్, శివరాజ్, విఏఏఎస్‌లు, ఎంపీఈఓలు, విహెచ్ఏఎస్‌లు, విఎస్ఏఎస్‌లు తదితరులు పాల్గొన్నారు.

.సోరకాయలపేట నాగయ్య పొలంలో పొలంబడి నిర్వహిస్తున్న దృశ్యం.

అండర్-17 ఫుట్ బాల్ క్రీడాకారులను అభినందించిన ప్రముఖులు

అనంతపురం న్యూటౌన్, జనవరి 30 ప్రభాతవార్త

కడప జిల్లా ఎర్రగుంటలో జరిగిన 66వ రాష్ట్రస్థాయి స్కూల్ గేమ్స్ అండర్-17 ఫుట్ బాల్ క్రీడలో అనంతపురం జిల్లా క్రీడాకారులు గర్ల్స్ రాష్ట్రస్థాయిలో 3 ప్లేస్ రావడం జరిగింది. క్రీడాకారులు ఫుట్‌బాల్ క్రీడలో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయికి సెలెక్ట్ కావడం జరిగింది. అనూష, కీర్తన, మధు, రిషితేజ, నందకిషోర్, ఈ క్రీడాకారులను అనంతపురం డిస్ట్రిక్ట్ డిఇఓ శ్రీ కృష్ణయ్య, అనంతపురం డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ సెక్రెటరీ రవికుమార్, అనంతపురం డిస్ట్రిక్ట్ స్కూల్ గేమ్స్ కోఆర్డినేటర్ నాగరాజు, పిడి జి.నాగరాజు, వేణు, రమేష్, శివ, ప్రకాష్‌రెడ్డి, లోకేష్‌లు అభినందించారు. టీం మేనేజర్‌గా ప్రకాష్, లోకేష్‌లు వ్యవహరించారు.

క్రీడాకారులను అభినందిస్తున్న దృశ్యం

ప్రభుత్వ భూములు కాపాడి అర్హులైన నిరుపేదలకు న్యాయం చేయండి
- రైతు సంఘం జిల్లా నాయకుడు తరిమెల నాగరాజు

గార్లదిన్నె, జనవరి 30 ప్రభాతవార్త

గార్లదిన్నె మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయం వద్ద సిపిఎం పార్టీ రైతు సంఘం ఆధ్వర్యంలో చేపట్టినటువంటి నిరసన కార్యక్రమంలో మండల వ్యాప్తంగా ప్రభుత్వ భూములను అన్యాక్రాంతం అయిపోతు న్నా యని అలాంటి వాటిని రక్షించి నిరుపేదలైనటువంటి సాగు భూమిలేని వారికి అర్హులుగా గుర్తించి పంపిణీ చేపట్టాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు నాగరాజు ఆధ్వర్యంలో సిపిఎం పార్టీ మండల కార్యదర్శి చెన్నారెడ్డి ఆధ్వర్యంలో తహశీల్దారు ఉషారాణికి వినతిపత్రం సమర్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. కోటంక గ్రామంలో సర్వే నెంబర్ 243-1లో 50 మందిరైతులు తమ సాగు కొరకు పొలంను సొంత ఖర్చు లతో సాగు చేసుకొనగా సాగు చేసుకుంటు న్నటువంటి 20 మంది రైతు లకు ప్రభుత్వం నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని మిగిలి నటువంటి 30 మంది రైతులకు ఇదివరకే వారికి ఒక్కొక్కరికీ ఐదు ఎకరాల పైబడి వ్యవసాయ పొలంలో ఉన్నాయని అలాంటి వారికి ఎలాంటి నోటీసులు రెవె న్యూ అధికారులు మంజూరు చేయకపోవడం అంతర్యం ఏమిటని మం డల వ్యాప్తంగా పలు గ్రామాలలో ప్రభుత్వం కొండలను జెసిబిలతో చదు ను చేసుకుంటూ ప్రభుత్వ భూములలో వెంచర్లు వేయడం జరుగుతోందని, అలా ంటి వారిని గుర్తించి వారికి రెవెన్యూ అధికారులు నోటీసులు జారీ చేయాలని నిరుపేదలైనటువంటి సాగు చేసుకుంటున్నటువంటి పేద వారికి నోటీసులు జారీ చేయడం సమంజసం కాదని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో శంకర్ ఇస్మాయిల్ నాగార్జునరెడ్డి, రవి, సుధాకర్, కిష్టా, తాతయ్య, వెంకట రాముడు, సిపిఎం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న తరిమెల నాగరాజు

రిసెప్షన్‌కు హాజరైన ముంటిమడుగు కేశవరెడ్డి

గార్లదిన్నె, జనవరి 30 ప్రభాతవార్త

గార్లదిన్నె తెలుగుదేశం పార్టీ శిగనమల నియోజకవర్గం తెలు గు దేశం పార్టీ ద్విసభ్య కమిటీ సభ్యులు ముంటిమడుగు కేశవరె డ్డి

04ATP30_04ATP30.qxd 30-01-2023 PM 10:57 Page 1

నాల్గవరోజు ఎమ్మెల్యే కేతిరెడ్డి ప్రజాసంక్షేమయాత్ర

- అభివృద్ధి కావాలా, కక్షలు కావాలా మీరే తేల్చుకోండి - పాదయాత్రలో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

పాదయాత్రలో పాల్గొన్న ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి

ఎమ్మెల్యే కేతిరెడ్డితో కలిసి పాల్గొన్న హిందూపురం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్‌గని

పెద్దవడుగూరు, జనవరి 30 ప్రభాతవార్త

ప్రజా సంక్షేమయాత్ర పేరుతో ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి పెద్దవడుగూరు మండలంలో చేపట్టిన పాదయాత్ర సోమవారం నాల్గవ రోజుకు చేరుకుంది. ఇందులో భాగంగా మండలంలోని బందార్లపల్లి, అప్పేచెర్ల, కిష్టిపాడు గ్రామాల్లో ఆయన పర్యటించారు. ప్రతి గ్రామంలోను ఎమ్మెల్యేపై పూలవర్షం కురిపిస్తూ సాదరంగా ఆహ్వానం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి మాట్లాడుతూ గత పాలకులు గ్రామాల్లో వర్గకక్షలు, ఫ్యాక్షన్ పెంచి పోషించారన్నారు. జగనన్న ప్రభుత్వంలో అభివృద్ధి ఏమిటో మీరు చూస్తున్నారన్నారు. సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక వ్యక్తికి అందుతున్నాయన్నారు. గత ప్రభుత్వాన్ని ప్రస్తుత ప్రభుత్వాన్ని పోల్చిచూసుకుని నిర్ణయం మీరే తీసుకోవాలని ప్రజలను కోరారు. పాదయాత్రలో ఎమ్మెల్యే అందరిని ఆప్యాయంగా పలుకరిస్తూ సంక్షేమ పథకాలు అందుతున్నాయా అంటూ అడిగి తెలుసుకున్నారు. ఎమ్మెల్యే పాదయాత్రకు సంఘీభావంగా హిందూ పురం మాజీ ఎమ్మెల్యే అబ్దుల్ గని, చిలమత్తూరు, లేపాక్షి మండలాల జెడ్‌పి టిసిలు, ఎంపిపిలు పాద యాత్రలో పాల్గొన్నారు. ఈ పాదయాత్రలో తాడి పత్రి మార్కెట్‌యార్డుచైర్మన్ హరి నాథ్‌రెడ్డి, రాష్ట్ర రైతు విభాగం కార్యదర్శి గూడూరు సూర్య నారాయణరెడ్డి, మండల వైసిపి కన్వీనర్ శరభారెడ్డి, జిల్లా అధికారప్రతినిధి పాశం రంగస్వామి, పార్లమెంట్‌యూత్ ప్రధాన కార్యదర్శి లక్కు రామచం ద్రారెడ్డి, జెడ్‌పిటిసి భాస్కర్‌రెడ్డి, మండల సర్పంచుల అధ్యక్షులు యాపార్ల కృష్ణారెడ్డి, మాజీ జెడ్‌పిటిసి చితంబరరెడ్డి, బిసి నాయకులు వెంకటస్వామి గౌడ్, ప్రకాష్‌రెడ్డి, మధురెడ్డి, పూల సాంబశివుడు, లక్షంపల్లి రాంభూపాల్‌రెడ్డి, హరి, పుట్లూరు సూర్యనారాయణరెడ్డి, గుత్తి అనంతపురం విశ్వనాథరెడ్డి, గోవర్ధన్‌రెడ్డి, కాసేపల్లి రామ కృష్ణారెడ్డి, యువనాయకులు గూడూరు అజయ్ రెడ్డి, పలు గ్రామాల సర్పంచులు, ఎంపి టిసిలు, మండల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కణేకల్లులో గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం

పార్టీలకు అతీతంగా ప్రజలందరికి సంక్షేమ పథకాలు - ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డికి ఘన స్వాగతం

ప్రభుత్వ సంక్షమ పథకాలు వివరిస్తున్న ప్రభుత్వ విఫ్ కాపు

కణేకల్లు, జనవరి 30 ప్రభాతవార్త

కణేకల్లు మండల కేంద్రంలోని కణేకల్లు క్రాస్ నందు సోమవారం గడపగడపకు మన ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విఫ్ రాయదుర్గం ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి హాజరు కాగా ప్రజలు, వైసీపీ నాయకులు పూల మాలలు వేసి ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా కణేకల్లు మండల కేంద్రానికి చెందిన వైసీపీ నాయకులు కణేకల్లు వైసీపీ టౌన్ కన్వీనర్ కేశవరెడ్డి, నరసింహులు, గంగాధర్, రాఘవేంద్ర, చంద్రారెడ్డి, క్రాసింగ్ గోవింరాజులు, ప్రతాప్, ఉదయ్, ఉమర్ లతోపాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విఫ్ కాపు రామచంద్రారెడ్డి గడప గడపకు వెళ్లి ప్రజలను అప్యాయంగా పలుకరిస్తూ సీయం జగన్ మూడేళ్లలో అమలు చేసిన సంక్షేమ పథకాల లబ్దిని తెలియజేసి సంక్షేమ క్యాలండర్‌ను ఆవిష్కరించి వారి సమస్యలను ఇబ్బందులను తెలుసుకుని. ప్రజల సమస్యలను వెంటనే పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఏవరి ప్రమేయం లేకుండా సంక్షేమ పథకాల నగదు లబ్దిదారుల ఖాతాల్లోకి నేరుగా జమ చేస్తున్నట్లు ప్రభుత్వ విఫ్ తెలిపారు. ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా ఎదగాలని ప్రజలకు సూచించారు. ఏ సమస్య వచ్చినా తనకు తెలియజేస్తే పరిష్కారానికి వెంటనే కృషి చేస్తానని ప్రజలకు తెలిపారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు, సచివాలయ అధికారులు, సిబ్బంది వాలంటీర్లు పాల్గొన్నారు.

అర్హతే ప్రామాణికంగా సంక్షేమ పథకాలు - ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి

ఎమ్మెల్యేకి గజమాలతో సత్కరిస్తున్న ఎంపీపి,సర్పంచ్,ఉప సర్పంచ్

తలుపుల, జనవరి 30,ప్రభాతవార్తః

దేశంలో ఏ ముఖ్యమంత్రి చేయని విదంగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి సారథ్యంలో అర్హతే ప్రామాణికంగా సంక్షేమ విప్లవం కొనసాగుతోందని ఎమ్మెల్యే పి,వి.సిద్దారెడ్డి పేర్కొన్నారు.సోమవారం మండల కేంద్రంలోని సచివాలయం 2,3 పరిధిలోని బి,సీ కాలనీ కోట,పూలబజార్ నందు గడప గడపకు ప్రభుత్వ కార్యక్రమం నిర్వహించారు.ముందుగా నాయకులు కార్యకర్తలు ఎమ్మెల్యేకి పూలమాలలతో ఘనస్వాగతం పలికారు.కాలనీలలో ఎమ్మెల్యే ప్రతి ఇంటి గడప తొక్కుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాల బుక్‌లెట్‌లను అందచేస్తూ పథకాల గురించి అడిగి తెలుసుకొన్నారు.మన ముఖ్యమంత్రి తన సుదీర్ఘమైన పాదయాత్రలో ఇచ్చిన మాట ప్రకారం అధికారంలోకి వచ్చిన నాటి నుండి నేటి వరకు 95శాతం హామీలను నేరవేర్చారన్నారు.తాము చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రజలకు ఏ విదంగా లబ్ది చేకూరుతున్నాయో తెలుసుకునేందుకే గడప గడప కార్యక్రమాన్ని నిర్వహిస్తూ ఇంకా ఏమైనా సమస్యలుంటే అక్క డిక్కడే పరిష్కరించేందుకు చర్యలు చేపట్టారన్నారు.కొంతమంది ప్రజలు కొన్ని సమస్యలు ఎమ్మెల్యే దష్టికి తీసుకెళ్ళగా వెంటనే అప్పటికప్పుడు సమస్యలను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ప్రజలకు ,ప్రభుత్వానికి సంభందాలు నెలకొల్పి జనరంజక పాలన మన ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారన్నారు. గ్రామ సచివాలయ వ్యవస్థ ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు నేరుగా వాలంటీర్ల ద్వారా ప్రజలకు చేరవేస్తున్నామన్నారు. ముఖ్యంగా పేదరికాన్ని దూరం చేసేందుకే ముఖ్య మంత్రి కంకణం కట్టుకున్నారని తెలిపారు.తెలుగుదేశం పార్టీ అధికారంలో ఎన్నో మేనిపెస్టోలను పెట్టి ఏ ఒక్కటి నెరవేర్చలేదన్నారు. జగన్‌మోహన్‌రెడ్డిని కించ పరచాలన్న ఉద్దేశంతో బురద జల్లే కార్య క్రమం చేపట్టిందన్నారు.ప్రజలు 2019 ఎన్నికల్లో ఇచ్చిన తీర్పే 2024లో ఇస్తారని మళ్ళీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డిని ఎన్నుకుంటారని ధీమా వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలోఎంపిపి రఫినాయక్, తలుపుల ఉప సర్పంచ్ డికె. బాబు,వైస్ ఎంపిపి ఓబుళేశ్వరి,సర్ప ంచులు శ్రీరామిరెడ్డి ,షేక్షావలి,మాజీ సర్పంచులు పురుషోత్తంరెడ్డి.సూర్య నారాయణరెడ్డి, ఫయాజ్‌అహమ్మద్, గిరిధర్‌రెడ్డి.మాజీ జడ్‌పి వైస్ చైర్మన్ కులశేఖర్‌రెడ్డి,టీచర్ టోపి రమణ దివాన్‌వలి,ప్రభు, గోపాల్‌రెడ్డి మౌళా, వివేకానందరెడ్డి క్రిష్ణారెడ్డి,లోకనాథరెడ్డి,కాలేజి కమిటి చైర్మన్ ఆంజి తదితర నాయకులు,కార్యకర్తలు వివిదశాఖల అదికారులు పాల్గొన్నారు.

తొండపాడు రంగనాథుని బ్రహ్మోత్సవాలు ప్రారంభం

శ్రీరంగనాథస్వామి దేవస్థానం దృశ్యం

స్వామివారి విగ్రహాలు

గుత్తి, జనవరి 30 ప్రభాతవార్త

గుత్తి మండలంలోని తొండపాడు గ్రామంలో వెలసిన బొలికొండ శ్రీరంగనాథస్వామి బ్రహ్మోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. పది రోజుల పాటు జరిగే ఈ ఉత్సవాలల్లో భాగంగా మొదటి రోజు ధ్వజారోహణ, అంకురార్పణ నిర్వహించారు. 31న సింహవాహనం, ఫిబ్రవరి 1న శేషవాహనం, 2న హనుమద్‌వాహనం, 3, గరుడవాహనం, 4న గజవాహనం, కళ్యాణోత్సవం, 5న స్వామివారి రథోత్సవం, 6న పారువేట, అశ్వవాహనం, 7న వసంతోత్సవం, హంసవాహనంతో ఉత్సవాలు ముగియనున్నాయి. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణాధికారి దేవదాసు ప్రభాతవార్తతో మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని చర్యలు చేపట్టామన్నారు. తాగునీటి వసతి, మరుగుదొడ్లు, అంతరాయం లేకుండా విద్యుత్‌సరఫరా, తదితర చర్యలు చేపట్టామని ఆయన వివరించారు. కాగా ఈ ఉత్సవాలకు జిల్లా నుండే కాక సీమ ఇతర ప్రాంతాల నుండి పొరుగు రాష్ట్రాల నుండి పెద్ద ఎత్తున భక్తులు హాజరు కానున్నారు. ఉత్సవాల్లో ఎలాంటి అవాంఛనీయ సంఘట నలు జరగకుండా గుంతకల్లు డిఎస్‌పి నరసింగప్ప పర్యవేక్షణలో ఆర్బన్ సిఐ వెంకటరామిరెడ్డి ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

రైతులందరికీ న్యాయం చేస్తాం

- సబ్‌కలెక్టర్ కార్తిక్ - సాగు భూమి ఇంటి పట్టాదారులుకలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా

నిరసన తెలియజేస్తున్న సాగు భూమి ఇంటి పట్టాదారులు

సబ్‌కలెక్టర్‌కు వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

పెనుకొండ, జనవరి 30 ప్రభాతవార్త

రైతులందరికీ న్యాయం చేస్తామని పెనుకొండ సబ్ కలెక్టర్ కార్తిక్ అన్నారు. సోమవారం వ్యవసాయ భూమి సాగుదారులు, సోమందేపల్లి నక్కలగుట్ట ఇండ్ల స్థలాల లబ్దిదారులు, మునిమడుగు దళితుల స్మశాన భూమి ఆక్రమణను కాపాడాలని దళితులు, దళితుల కోసం స్మశాన స్థలం కేటాయించాలని కొండాపురం గ్రామ దళితులు కలిసి స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం ముందు ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈసందర్భంగా జిల్లాకార్యదర్శి పెద్దన్న మాట్లాడుతూ.. సోమందేపల్లి నక్కలగుట్ట ఇండ్ల స్థలాల విషయంలో మూడు సంవత్సరాల నుంచి హైకోర్టు ఉత్తర్వుల అమలు విషయంలో మెతక వైఖరి అవలంబి. స్తూపేదలకు మోసం చేసే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్నప్పటికీ ధిక్కరణ చర్యలకు పాల్పడుతూ అధికార పార్టీ పాలకులకు, నాయకులకు లాభం కూర్చే పద్ధతిని అవలంభిస్తున్నారని విమర్శించారు. కోర్టు ఉత్తర్వులను మండల తహశీల్దారు పక్కన పెట్టి నోటీసు బోర్డులు ద్వారా నిర్మాణాలుచేపట్టకుండా పేదలకు అన్యాయం చేస్తున్నార న్నారు. దళితులు, బిసిలు వందల మంది ప్రభుత్వ వ్యవసాయ భూములను సాగు చేసుకుంటూ భూ పంపిణీ కోసం ఎదురు చూస్తున్నారని అవకాశం వచ్చినప్పటికీ అధికారులు చర్యులు చేపట్టకపోవడంతో అనేక సార్లు అర్జీలు ఇచ్చినా అధికారులు స్పందించ లేదన్నారు. ఆయా మండలాల తహశీల్దారులు ఉద్దేశ పూర్వకంగా అధికార పార్టీ నాయకుల కార్యకర్తల వివరాలు మాత్రమే అసైన్‌మెంట్‌ప్రతిపాదనలు పంపుతున్నారని నిజమైన పేదలు, అర్హులకు ప్రతిపాదనలు పంపకుండా మోసం చేస్తున్నారని సంబంధిత రెవెన్యూ అధికారులు ఏకమై ఏకపక్షంగా కాలయాపన చేస్తున్నారని విమర్శించారు. సంవత్సరాల తరబడి పేదలు లక్షలాదిరూపాయలు ఖర్చు చేసుకుని నష్టపోతున్నా అధికారులకు చీమ కుట్టినట్లు కూడా లేదని దుయ్యబట్టారు. ప్రభుత్వాలు ఎన్నికల ముందు పేదల సంక్షేమం అంటూ ఎన్నికల తర్వాత పేదలను విస్మరిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నవరత్నాలను దశరత్నాలుగా మార్చి సాగులో ఉన్న దళిత, గిరిజన, వెనుకబడిన వర్గాల ప్రజలకు భూ పంపిణీ చేసి వారి సంక్షేమ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. నిరసనకారులు 2 గంటల సేపు బైఠాయించిన సబ్ కలెక్టర్ స్పందించకపోవడంతో సమానం కోల్పోయి నిరసన కారులు సబ్ కలెక్టర్ చాంబర్‌లోకి చొచ్చుకొని పోయే ప్రభుత్వం చేశారు. నిరసనకారులు, పోలీసుల మధ్య తోపులాట చోటు చేసుకుంది. సబ్ కలెక్టర్ వినతులు స్వీకరించారు. సంబంధిత అధికారులతో మాట్లాడి 4 రోజుల్లో పరిష్కారం చేస్తామని హామీ ఇచ్చారు. అనంతరం సంఘం జిల్లా సహకార దర్శి గంగాధర్ మాట్లాడుతూ. నాలుగు రోజుల అనంతరం సాగుదారులకు, ఇంటి పట్టాదారులకు న్యాయం జరగక పోతే ఫిబ్రవరి 6వ తేది నుంచి నిరసన కార్యక్రమం చేపడతామన్నారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు నారాయణబాలస్వామి, వెంకటరాముడు, కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు హనుమయ్య, జిల్లా కమిటీ సభ్యులు వెంకటేషులు, భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లాసహాయ కార్యదర్శి రంగప్ప, తిప్పన్న, సోమందేపల్లి సిఐటియు మండల నాయకులు కొండా వెంకటేషులు, భవన నిర్మాణ కార్మిక సంఘం మండల నాయకులు నాగభూషణ, చేనేత కార్మిక సంఘం మండల నాయకులు మాబు, ఇంటి పట్టాదారులు శ్రీనివాసులు, లీలావతి, నాగమణి, శోభ, షాహినా, వలి, ఆసియా, సాగుదారులు జయంతి, బైలాంజినేయులు, గంగమ్మ, నాగమ్మ, గంగాభవాని, బాబు, అంజినప్ప తదితరులు పాల్గొన్నారు.

వైసీపీ కార్యకర్తకు అనంత చంద్రారెడ్డి పరామర్శ

వైసీపీ కార్యకర్తను పరామర్శిస్తున్న వైసీపీ నేత అనంత చంద్రారెడ్డి

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

అనారోగ్యంతో బాధపడుతున్న వైసీపీ కార్యకర్త పెయింటర్ బాబును వైసీపీ సీనియర్ నేత అనంత చంద్రారెడ్డి, 33వ డివిజన్ కార్పోరేటర్ సాకే చంద్రశేఖర్ పరామర్శించారు. ఓబుళదేవర నగర్‌కు చెందిన బాబు కొన్నాళ్లుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతున్నాడు. ఇటీవల కర్నూలులో ఆపరేషన్ చేయించుకున్నాడు. ఈ విషయం తెలుసుకున్న అనంతచంద్రారెడ్డి సోమవారం కార్పోరేటర్ సాకే చంద్రశేఖర్‌తో కలిసి బాబుకు ఇంటికి వెళ్లి పరామర్శించారు. కుటుంబానికి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. ప్రభుత్వ పరంగా ఆర్థిక సాయం అందించేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో వైసీపీ నాయకులు బంగారు శీన, రియాజ్, లక్ష్మజి, కార్ల శీన, కిరణ్, బుల్లెట్ శివ తదితరులు పాల్గొన్నారు.

రుద్రంపేటలో తాగునీటీ సమస్య లేకుండా త్వరలో శాశ్వత పరిష్కారం

లోకేష్ పాదయాత్రకు ప్రజల నుంచి స్పందన లేదు - గడపగడప కార్యక్రమంలో ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి.

సంక్షేమ పథకాల లబ్ది పత్రాలను అందజేస్తున్న ఎమ్మెల్యే అనంత.

అక్రమంగా డ్రైయినేజీ గుంత తీయడంతో వాటీని పుడిపిస్తున్న ఎమ్మెల్యే.

మహాత్మాగాంధీజీ చిత్రపటానికి నివాళి అర్పిస్తున్న ఎమ్మెల్యే,నాయకులు

అనంతపురం రూరల్, జనవరి 30 ప్రభాతవార్త:

అనంత రూరల్ మండలం రుద్రంపేట పంచాయితీలో తాగునీటి సమస్య లేకుండా త్వరలో శాశ్వత పరిష్కారం చేపట్టాడం జరుగుతుందని అనంత అర్బన్ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. సోమవారం అనంత రూరల్ మండలంరుద్రంపేట పంచాయితీలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని జెడ్‌పి చైర్మన్ బోయ గిరిజమ్మ, సర్పంచ్ సుగాలి పద్మావతి ఆదినారాయణ నాయక్,వైకాపా నాయకులు, అధికారులతో కలిసి ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి నిర్వహించారు. ముందుగా మహాత్మా గాంధీ వర్ధంతి సందర్భంగా గాంధీజీ చిత్రపటానికి పూలమాల వేసినివాళి అర్పించారు. అనంతరం గ్రామంలోని ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలతో ఆయా కుటుంబాలకు కలిగిన లబ్దిని వివరిస్తూ లబ్ది పత్రాలను అందజేశారు. స్థానికంగా ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి చర్యలు తీసుకొవాలని ఆదికారులను, సర్పంచ్‌కు ఆదేశించారు.కొంత మంది రోడ్డు మీద డ్రైయినేజీ గుంతలు తీయడంతో వాటీని గమణించి తీసిన గుంతలను పుడిపించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నగరానికి దీటుగా నియోజకవర్గ పరిధీలోని రుద్రంపేట గ్రామ పంచాయితీలో సుమారు రూ.24 కోట్లతో అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందన్నారు. గ్రామంలో తాగునీటి సమస్య ఉన్నట్లు ప్రజలు తెలియజే యడం జరిగిందని ఆ సమస్య పరిష్కారానికి త్వరలో శాశ్వత పరిష్కార చర్యలు తీసుకుంటామన్నారు.నేను ఎంపిగా ఉన్న సమయంలో నరానికి శాశ్వత ప్రాతిపదికన తాగునీటీ సౌకర్యం కల్పించినట్లు గుర్తు చేశారు.అనంత నియోజకవర్గంలోని నాలుగు పంచాయితీలతో పాటు రాప్తాడు నియోజ కవర్గంలోని కొన్ని గ్రామాలకు నగరంలో ఏవిధంగా తాగునీరు అందిస్తు న్నఆమో ఆ తరహాలోనే నీటి సదుపాయంను కల్పిస్తామన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాల పట్ల ప్రజలు సంతృప్తిగా ఉన్నారన్నారు. సిఎం జగన్‌మోహన్‌రెడ్డికి ప్రజల్లో వస్తున్న ఆదరణను చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కుట్రలు చేయడం జరుగు తుం దన్నారు.లోకేష్ పాద యాత్రకు ప్రజల్లో స్పందనలేదని పాదయాత్ర చేసినంత మాత్రనా అధికారంలోకి వస్తామనుకోవడం భ్రమేన్నారు.గతంలో వైఎస్ రాజశేఖర్‌రెడ్డి కుటుంబంపై ఉన్న ఆదరణ, విభజన తర్వాత ఐదేళ్ల టిడిపి పాలనలో పడిన కష్టాల ఫలితంగానే జగన్ చేపట్టిన పాదయాత్రకు ప్రజలు బ్రహ్మరథం పట్టారన్నారు. ప్రజల నమ్మకాన్ని వమ్ముచేయకుండా జగన్ పాలన చేయడం జరుగుతుందన్నారు.అందుకే లోకేష్ పాదయాత్రను ప్రజలు ఎవరు పట్టిం చుకోవ డం లేదన్నారు. ఈకార్యక్రమంలోసచివాలయ కన్వీనర్ ఆలమూరు శ్రీనివా సరెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి, జెడ్‌పిటిసి చంద్రకు మార్, వైఎస్ ఎంపిపిబాలాజీ, ఎంపిటిసిలుమహబూబ్‌బీ, ఓంప్రకాష్‌రెడ్డి, నారాయణ మ్మ, మాజీ ఎంపిటిసి రాఘు వరెడ్డి, మహిళానాయకురాలు కృష్ణవేణీ,, వైకాపా నాయకులుఎంఎస్ ఎస్‌సాధిక్, పురుషోత్తం, మాజీసర్పంచ్ కుళ్లా య ప్ప, తిరుపతినాయుడు, వెంకటేష్ నాయక్,విజయ్, రామకృష్ణ,నవీన్, కొం దడ ,రమణారెడ్డి,రామచంద్రారెడ్డి, లక్ష్మినారాయణ, సంజీవులు, పద్మా వతి,శోభ, గొవిం‌ద్‌రెడ్డి ,నాగరాజు, ఓబుళపతి,వెంక టరాముడు, అధికారులు ఎంపిడిఓ బాబాఫకృద్దీన్, శ్రీవాసు లురెడ్డి,అంజినేయులు, మనోజ్, పంచాయితీ కార్యదర్శినరసింహారెడ్డి, స్థానికనాయకులు, సచివాలయ సిబ్బంది, వార్డుసభ్యులు, వలంటర్లీ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

స్పందన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏలోకి రానివ్వకుండా పరిష్కరించాలి

- జిల్లా కలెక్టర్‌నాగలక్ష్మి

అర్జీలను పరిశీలిస్తున్న కలెక్టర్ నాగలక్ష్మి

అనంతపురం కల్చరల్, జనవరి 30 ప్రభాతవార్త

స్పందన అర్జీలను బియాండ్‌ఎస్ఎల్ఏలోకి రానివ్వకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి జిల్లా అధికారులను ఆదేశించారు. అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో సోమవారం నిర్వహించిన స్పందన గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం అన్ని శాఖల అధికారులతో జిల్లా కలెక్టర్ షమావేశం నిర్వహించారు. స్పందన గ్రీవెన్స్ కార్యక్రమంలో 328 అర్జీలను ప్రజల నుంచి జిల్లా కలెక్టర్ స్వీకరించారు. జిల్లా కలెక్టర్‌తోపాటు అర్జీలను స్వీకరించే కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, అసిస్టెంట్ కలెక్టర్ ఎస్.ప్రశాంత్‌కుమార్, డిఆర్‌ఓ గాయత్రిదేవి, ఆన్సెట్ సిఇఓ కేశవనాయుడు, ఆర్డిఓ మధుసూధన్, జడ్పి సిఇఓ భాస్కర్‌రెడ్డి, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. స్పందన కార్యక్రమంలో ప్రజల నుంచి స్వీకరించే అర్జీలను నిర్దేశిత గడువు లోపే పరిష్కరించా లని అధికారులకు సూచించారు. ఎటు వంటి పరిస్థితుల్లో స్పందన అర్జీలను బియాండ్ ఎస్ఎల్ఏ లోకి రానివ్వకుండా పరిష్కరించాలని ఆమె సూచించారు.

శ్రీ నెట్టికంటుని సేవలో ఎపి ఆర్‌టిసి చైర్మెన్.. కమలాపురం ఎమ్మెల్యే దంపతులు

శ్రీవారి సేవలో ఎపి ఆర్‌టిసి చైర్మెన్ ఎ.మల్లికార్జునరెడ్డి.

శ్రీవారి సేవలో కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, అరుణమ్మ దంపతులు

గుంతకల్లు, జనవరి 30 ప్రభాతవార్త

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన కసాపురం శ్రీ నెట్టికంటి ఆంజనేయస్వామివారి దేవస్థానంను సోమవారం ఆంధ్రప్రదేశ్ ఆర్‌టిసి చైర్మెన్ ఎ.మల్లికార్జు నరెడ్డి ఆర్‌టిసి ఆర్‌ఎం సుమంత్ ఆర్ ఆదోనిలతో పాటు కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి, అరుణమ్మ దంపతులు వేర్వేరుగా సందర్శించారు. వారి రాకతో దేవస్థానం ఇఓ డి.వెంకటేశ్వరరెడ్డి పర్యవేక్షణలో ఆలయ అధికారులు, అర్చక బృందం ఆలయ సాంప్రదాయ పద్ధతిని స్వాగతించారు. ఈ సందర్భంగా వారు ఆలయం ప్రదక్షిణలతో శ్రీవారి మూలవరుల దర్శనం కల్పించి వారి వారి గోత్ర నామములతో ప్రత్యేక అర్చనల పూజలను నిర్వహించారు. తదుపరి ఆలయ సాంప్రదాయ పద్ధతిన వారికి శేషవస్త్రముతో సత్కరించి శ్రీవారి ఆశీర్వచనాలతో తీర్థప్రసాదములను వితరణగా అందచేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ అనువంశిక ధర్మకర్త సుగుణమ్మ, ఆలయ ప్రధాన అర్చకుడు గరుడా చార్యులుతో పాటు ఆలయ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

.ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చూపి న్యాయం చేయండి

- జిల్లా పోలీసు కార్యాలయం స్పందనకు 87 పిటీషన్లు - జిల్లా ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

సమస్యలను వింటున్న ఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి

అనంతపురం క్రైం, జనవరి 30 ప్రభాతవార్త

స్పందన కార్యక్రమంలో విన్నవించే ప్రజా సమస్యలకు సకాలంలో పరిష్కారం చేసి న్యాయం చేయాలని జిల్లాఎస్పీ పక్కీరప్ప కాగినెల్లి ఆదేశించారు. సోమవారం పోలీసు కార్యాలయంలో ఎస్పీ స్పందన కార్యక్రమం నిర్వహించి ప్రజలు అందజేసిన పిటీషన్లను లోతుగా పరిశీలించారు. మొత్తం 87 పిటీషన్లు స్వీకరించారు. వీటిల్లో ముఖ్యంగాకుటుంబ కలహాలు, భార్య భర్తల గొడవలు, మోసాలు, తదితర పిటీషన్లు ఉన్నాయి. సంబంధిత పోలీసు అధికారులతో మాట్లాడి చట్ట పరిధిలో సమస్యలకు ప్రాపర్‌గా పరిషా్కరం చూపాలని సూచించారు. జిల్లా నలుమూలల నుంచి విచ్చేసిన పిటీషనర్లు, వారి సహాయకులకు దేవాట్ర స్టు సహకారంతో ఉచితంగా భోజనం అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లాఎస్పీతో పాటు అదనపు ఎస్పీ ఇ.నాగేంద్రుడు తదితరులు పాల్గొన్నారు.

అదానీ గ్రూపు కంపెనీలో ఎల్ఐసి పెట్టుబడులపై ఆందోళన అక్కర్లేదు

- కడప ఎస్డిఎం కె.గిరిధర్

అనంతపురం, జనవరి 30 ప్రభాతవార్త బ్యూరో

అదాని సంస్థలకు సంబంధించిన పేర్లలో ఎల్ఐసి పెట్టుబడులకు సంబంధించి ఆందోళన అక్కర్లేదని కడప ఎల్ఐసి సీనియర్ డివిజనల్ మేనేజర్ కె.శ్రీధర్ ఒక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు. ఆదానీ గ్రూప్ ఆఫ్ కంపెనీలలో, ఈక్విటీ, డెట్ కింద ఎల్ఐసి మొత్తం హోల్డింగ్ 31/12/2022 నాటికి 35,917.31 కోట్లు అని ఆయన తెలిపారు. అదానీ గ్రూప్ అన్ని కంపెనీల కింద గత అనేక సంవత్సరాలుగా ఎల్ఐసి కొనుగోలు చేసిన ఈక్విటీ మొత్తం కనుగోలు విలువ 30,127 కోట్లు అని అన్నారు. 2023 జనవరి 27న మార్కెట్ వేళలు ముగిసే సమయానికి దీని మార్కెట్ విలువ 56,142 కోట్లు అని ఆయన తెలిపారు. ఇప్పటి వరకు అదానీ గ్రూపు కింద పెట్టుబడి పెట